### తెలుగు

# బాలభారతి

## నాలుగవ తరగతి





# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

మనోదర్పణ్ (8448440632) ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పుణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారు చేయబడి వారి ద్వారా ధ్రువీకరింపబడినది. ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డి-4 తేది 25.04.2016 ప్రకారం ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేది 13.04.2026 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2026-2027 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# తెలుగు
# బాలభారతి
## నాలుగవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య-శ్రవణ స్వరూపంలోని అధ్యయన-అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ: 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకమునందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.


## తెలుగు భాషాసమితి

శ్రీమతి భమిడిపాటి శారద, అధ్యక్షులు

శ్రీమతి టి. సుశీల, సభ్యులు
శ్రీ కే. వై. కొండన్న, సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి, సభ్యులు
శ్రీ రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్, సభ్యులు
శ్రీమతి రేఖ దాసరి, సభ్యులు
శ్రీమతి విద్యా బెనర్జి, సభ్యులు
శ్రీమతి కె. అనురాధ, సభ్యులు
శ్రీమతి ఏ. ఎస్. యాదవ్, సభ్యులు
శ్రీ ప్రభాకర్ భీమనాథ్, సభ్యులు
శ్రీమతి శివకుమారి కుందర, సభ్యులు

డా॥ శ్రీమతి తులసి భారత్ భూషణ్, సభ్య కార్యదర్శి

**నాణ్యత సమీక్షకులు**
శ్రీమతి వడ్డి రాజేశ్వరి
(నాణ్యత నిపుణులు)
శ్రీ. మోర గణేశం
(న్యాయ నిపుణులు)
శ్రీమతి రమణకుమారి
(CWSN నిపుణులు)

**సంయోజకులు :**
డా. శ్రీమతి తులసీ భారత్‌భూషణ్
విశేషాధికారిణి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి
సహాయ విశేషాధికారి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

అక్షర కూర్పు : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె
కాగితం : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్
ముద్రణాదేశం :
ముద్రణ :

ముఖ చిత్రము: శ్రీ భటు రాందాస్ బాగలే
చిత్రములు : శ్రీ భీమర్తి వెంకటేశ్వరరావు
శ్రీ గండూరి శ్రీనివాస్
శ్రీ లక్ష్మి కాంత్ విజయ్ కాళే
శ్రీమతి బిరాజినీ రే

**నిర్మితి**
శ్రీమతి మిథాలి శితప్
I/C ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ రాజేంద్ర పాండ్లోస్కర్
నిర్మితి అధికారి

**ప్రకాశకులు**
శ్రీ హేమంత్ వ. బాబర్
I/C నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ ప్రభాదేవి,
ముంబయి - 25

## భారత సంవిధానము

ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

## పార్ట్ - IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా!

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనది. తెలుగు బాలభారతి నాలుగవ తరగతి పాఠ్యపుస్తకాన్ని మీ చేతులకు అందిస్తున్నందుకు నాకు హృదయపూర్వక ఆనందం కలుగుతున్నది.

మూడవ తరగతి వరకు మీరు పదాలు, వాక్యాలు చదవటం, రాయటం మరియు మాట్లాడటం నేర్చుకున్నారు. నాలుగవ తరగతి పాఠ్యపుస్తకం ద్వారా మీరు స్వయంగా కొత్త కొత్తకథలు, గేయాలు, పద్యాలు, సంభాషణలు, చిత్రకథలు, చిత్రవర్ణనలు, పరిచ్ఛేదాలను చదవటంలో మీరు ఆనందాన్ని పొందుతారు. ఈ పాఠ్యపుస్తకంలోని పాఠాలు మిమ్మల్ని ఆలోచింపజేస్తాయి. కొత్త కొత్త విషయాలు నేర్పిస్తాయి. తద్వారా మీ ఊహాశక్తి కూడా అభివృద్ధి చెందుతుంది.

ఈ పాఠ్యపుస్తకంలోని గేయాలు, పద్యాలను మీరు లయబద్ధంగా అభినయపూర్వకంగా ప్రదర్శించగలరు. ఈ గేయాలు, పద్యాలను చదవడం, వల్లె వేయడం మరియు మిత్రులు, మిత్రురాండ్రతో కలిసి పాడటంలో మీకు ఆనందం కలుగుతుంది. కొన్ని గేయాలు లయబద్ధంగా చదవాలి, పాడాలి అనిపిస్తాయి. అలాగే మరికొన్ని కథలు చదువుతున్నప్పుడు మీ స్వీయ అనుభవాలు గుర్తుకు వస్తాయి. ప్రతి పాఠం కొరకు పద్యం, గేయంతోపాటు ఇచ్చిన రంగు రంగుల సజీవ చిత్రాలు పాఠ్యాంశాలను అర్థం చేసుకొనుటలో సహాయపడతాయి. అప్పుడప్పుడు చిత్రాలు చూసి మీరు స్వయంగా కథలు కూడా తయారు చేయగలరు.

ఈ పాఠ్య పుస్తకంలో వివిధ శీర్షికల కింద ఇవ్వబడిన అన్ని కృత్యాలను చేసినచో మీ భాషాకౌశల్యాలు చక్కగా వికసిస్తాయి. ''ఇవి చేద్దాం'' అను ప్రధాన శీర్షిక క్రింద వైవిధ్య భరితమైన శీర్షికలతోపాటు ఇవ్వబడిన అన్ని కృత్యాలను చేయటం మీరు తప్పక ఇష్టపడతారు. ఈ కృత్యాల సాధనతో మీ భాషా సంపద అభివృద్ధి చెందుతుంది. పాఠ్యపుస్తకంలోని వివిధ ప్రాజెక్టులు, ఉపక్రమాలు చేస్తున్నప్పుడు మీరు తప్పక ఆనందిస్తారు.

ఈ పాఠ్య పుస్తకం వలన ఇంట్లో, పాఠశాలలో, పరిసరాలలో మాట్లాడుతున్నప్పుడు మీరు శుద్ధమైన, సుందరమైన మరియు ప్రభావంతమైన తెలుగు భాషను ఆత్మవిశ్వాసంతో ఉపయోగించడం నేర్చుకుంటారు. విద్యార్థి మిత్రులారా! ఈ పాఠ్య పుస్తకం మీరు ఆనందంతో మనః పూర్వకంగా చదవండి. పాఠ్యపుస్తకంలోని అన్ని పాఠ్యాంశాలు సూక్ష్మంగా అర్థం చేసుకోండి.

విద్యార్థి మిత్రులారా! మీ విద్యాప్రస్థానానికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

(అనురాధ ఓక్)
**సంచాలకులు,**
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ,
పుణె–411004.

పుణె
తేది : 19 ఏప్రిల్ 2026
భారతీయ సౌరమాన తేది : 2 వైశాఖం1948, అక్షయ తృతీయ.

# విషయ సూచిక

## భాగం-1

1. మువ్వన్నెల జెండా ...................... 1
- కీ.శే. గిడుగు రాజేశ్వరరావు

2. జింక-నక్క ................................ 4

3. పచ్చదనం ................................ 10
- శ్రీ. రావిపల్లి వాసుదేవరావు

4. సంఘీభావం................................ 14
- శ్రీ. జూటూరి తులసీదాస్

● పొడుపు కథలు ......................... 17

5. దినచర్య ................................ 19

## భాగం-2

6. కంప్యూటర్ పిల్లలం .................... 24
- శ్రీ. కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి

7. నిజాయితీ................................ 27

8. దాగుడుమూతలు ఆట ................ 32

9. కొంగతల్లి ................................ 36
- కీ.శే. సోమసుందర్

10. జగదీశ్ చంద్రబోస్..................... 41

## భాగం-3

11. చీమలండి చీమలు ..................... 45
- శ్రీమతి పురిమళ్ళ సునంద

● రహదారి నియమాలు.................. 49
- శ్రీ. దాసరి వెంకటరమణ

12. బాలలదినోత్సవం ...................... 50

13. గాలిపటం కథ.......................... 54
- కీ.శే. డి. సుజాత

● వార్తా పత్రిక చదువుదాం .............. 58

14. నీటి కోసం.............................. 59
- శ్రీమతి పురిమళ్ళ సునంద

15. పెద్దల మాట............................ 63
- శ్రీ. బెలగాప్ భీమేశ్వరరావు

## భాగం-4

16. కాకుల లెక్క (పిల్లల నాటిక) .......... 67
- శ్రీ. దాసరి వెంకటరమణ

17. జానపద గేయం........................ 73

18. ఆనంద నిలయం ...................... 78
- శ్రీ తుమ్మూరి రాంమోహన్‌రావు

19. నీతి పద్యములు........................ 81
- కీ.శే. నార్ల చిరంజీవి

20. ఆడినమాట తప్పరాదు................ 85

# నాలుగవ తరగతి తెలుగు బాలభారతి (ప్రథమ భాష)
## అధ్యయన ఫలితాల జాబిత

| క్రమ సంఖ్య | లక్ష్యం | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్యలు |
|---|---|---|---|
| 1 | 1.1.1 | సంఘటనలు, పరిస్థితులు, కథలు, పాటలు, కవితలు లేదా రోజువారి అనుభవాలు మొదలైన వాటి గురించి తోటి విద్యార్థులతో సంభాషిస్తారు. | 2,7,10,11,15,20,25,29, 34, 40, 37, 42,47, 52, 55, 59, 70, 73, 79, 82,87 |
| 2 | 1.1.2 | కథలు, సారాంశాలు, పరిచ్ఛేదాలు, వార్తలు విని వాటిని గురించి జట్లలో చర్చిస్తారు. | 20, 34, 42, 47, 52, 70, 82 |
| 3 | 1.1.3 | జరిగిన సంఘటనలు, పరిస్థితులు మరియు దైనందిన అనుభవాల గురించి అభిప్రాయాలను వ్యక్తపరుస్తారు. | 15, 22, 25, 42, 47 |
| 4 | 1.1.4 | ఇవ్వబడిన విషయంపై అర్థవంతంగా ఎనిమిది నుండి పది వాక్యాల్లో సంభాషిస్తారు. | 7, 10, 22, 42, 47, 59 |
| 5 | 1.2.1 | వివిధ రకాల అంశాలను విని, చదివి అందులోని ముఖ్య విషయాలు సంకల్పనను చెపుతారు. | 14, 24 |
| 6 | 1.2.2 | అంశాలలోని ముఖ్యమైన ఆలోచనలను సవిస్తారంగా చెబుతారు. | 24, 42, 57, 59 |
| 7 | 1.2.3 | సాహిత్యంలోని ఆశయాన్ని వర్ణన చేయుదురు. | 8, 18, 26, 35, 49, 63, 77 |
| 8 | 1.2.4 | తరగతిలో చదివిన సాహిత్యంలోని అంశాల సారాంశాన్ని చెబుతారు. | 42, 47 |
| 9 | 1.3.1 | చెప్పిన అడిగిన వస్తు విషయ/అంశవిషయాన్ని ఐదు నుండి ఆరు వాక్యాలలో సమాచారం చెప్పును. | 2, 8, 41 |
| 10 | 1.3.2 | పండుగలు, ఉత్సవాలు, దిన విశేష సందర్భాలలో శుభాకాంక్షలు చెప్పడం మరియు వాటి గురించి సమాచారాన్ని చెబుతారు. | 12, 51 |
| 11 | 1.3.3 | పాఠశాలలోని వివిధ కార్యక్రమాలలో మౌఖిక ప్రదర్శనలు చేయుదురు. (పాటలు, అభినయ గేయాలు, బుర్ర కథలు (పావాడ) పాటలు మొదలగునవి.) | 3, 73 |
| 12 | 1.3.4 | ఇచ్చిన అంశంపై తమ సొంత అభిప్రాయాన్ని సరైన విధంగా వ్యక్తపరుస్తారు | 12, 35, 88 |
| 13 | 2.1.1 | చదివిన సాహిత్యములోని (గద్య, పద్య) సంఘటనలు సరైన క్రమమును చెబుతారు. | 12, 15, 34, 48, 65, 88 |
| 14 | 2.1.2 | పాఠ్యాంశంలోని ప్రధాన సంఘటనలు మరియు పాత్రల గురించి మాట్లాడతారు. | 4, 49, 64 |
| 15 | 2.1.3 | అంశాలలోని విరామ చిహ్నాలు, (.?,!) వాక్యంగాలు (కర్త, కర్మ, క్రియ) సకర్మక, అకర్మక వాక్యాలను తెలుసుకొని ఉపయోగించును. | 9, 21, 22, 23, 48, 88 |
| 16 | 2.1.4 | చదివిన అంశాల తాత్పర్యం/ఉద్దేశ్యం సంబంధించి అంచనా వేస్తారు మరియు సొంత భాషలో చెబుతారు. | 11, 16 |
| 17 | 2.1.5 | చదివిన అంశాల గురించి నాలుగైదు వాక్యాల్లో తీర్మానం, అభిప్రాయము వ్యక్తపరచెదురు. | 76 |
| 18 | 2.2.1 | చదివిన వివిధ రకాల పాఠ్యాంశాలలోని విషయము, సంఘటనలు, సందర్భము, కథాంశం, పాత్రల గురించి తమ అభిప్రాయం తెలుపుతారు. | 49 |
| 19 | 2.2.2 | చదివిన అంశాలలోని గుణగణాలు, ముఖ్య పాత్రల విషయం సొంత మాటలలో అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు. | 8, 64, 66 |
| 20 | 2.2.3 | చదివిన దానిలోని (గద్య పద్య) ఆశయం, ముగింపు నిర్ధారణ చెబుతారు. | 66, 77 |
| 21 | 3.1.1 | ఇచ్చిన పదాల నుండి అర్థవంతమైన వాక్యాలు తయారు చేసి రాస్తారు. | 12, 16, 61, 65 |
| 22 | 3.1.2 | పరిసరాలలో జరిగిన సంఘటనలు క్రమంగా అమర్చి వ్యక్తిగత అనుభవం ఆధారంగా ఒక పరిచ్ఛేదాన్ని తయారు చేయడం మరియు సొంత అభిప్రాయంతో ముగింపు చెబుతారు. | 29, 54 |
| 23 | 3.1.3 | అపరిచిత వచనాన్ని చదివి శీర్షిక వ్రాయుదురు. | 72, 77 |
| 24 | 3.1.4 | వివిధ సాహిత్య రకములలో సొంత అనుభవాలను 4, 5 వాక్యాలలో అమర్చి తగిన శీర్షికను ఇస్తారు. | 54 |
| 25 | 3.2.1 | ఇవ్వబడిన అంశాలలోని ముఖ్య ఉద్దేశం, విషయాన్నీ గుర్తిస్తారు. | 50, 88 |
| 26 | 3.2.2 | ఇవ్వబడిన వచనములోని సందర్భానికి సంబంధించి సొంత అభిప్రాయమును రాస్తారు. | 87 |
| 27 | 3.2.3 | ఇచ్చిన విషయంపై 6 నుండి 8 వాక్యాల్లో స్పష్టమైన మరియు సరియైన పద్ధతిలో పరిచ్ఛేదము రాస్తారు. | 11, 39, 62, 66 |

| క్రమ సంఖ్య | లక్ష్యం | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్యలు |
|---|---|---|---|
| 28 | 3.3.1 | వివిధ విషయాలపై గోడ పత్రికలు (వాల్ పోస్టర్లు) తయారు చేస్తారు. | 25, 50, 62 |
| 29 | 3.3.2 | ఇచ్చిన అంశంపై హస్తలేఖనం తయారు చేయడానికి సాహిత్యాన్ని సేకరించి లేఖనం చేయుదురు. | 40, 83 |
| 30 | 3.3.3 | పాఠశాల సాంస్కృతిక కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక తయారు చేయుదురు. | 3, 53, 54 |
| 31 | 3.3.4 | సొంత అనుభవాలను సంభాషణ రూపంగా లేఖనం చేయుదురు. | 34 |
| 32 | 3.4.1 | సరైన విరామ చిహ్నాలు (.?,!) మరియు సంయుక్తాక్షర పదాలు ఉపయోగించి ఐదు నుండి ఆరు వాక్యాలలో పరిచ్ఛేదం రాస్తారు. పురుషలలోని రకాలను తెలుసుకుంటారు, ఉపయోగిస్తారు. | 7, 15, 36, 41, 46, 52, 62, 80, 83 |
| 33 | 3.4.2 | శుద్ధ లేఖనం నియమాలను దృష్టిలో ఉంచుకొని పదాలు మరియు వాక్యాలు వ్రాస్తారు. | 12, 21, 25, 84, 88 |
| 34 | 3.4.3 | విశేషణం, క్రియలు–రకాలు, కాలములు (భూత, భవిష్యత్, వర్తమాన కాలములు), సమాపక అసమాపక క్రియలు వీటిని అర్థం చేసుకొని లేఖనం చేస్తారు. | 13,15,16,21,25,30, 31, 34,35,45,62,65,71,76 |
| 35 | 4.1.1 | సమానార్థక పదాలు వ్యతిరేకార్థక పదాల జాబితా తయారు చేస్తారు. | 12,22,40,52,56,65,80,84 |
| 36 | 4.1.2 | నానార్థములు గల పదాలను సేకరిస్తారు. | 8, 30, 76 |
| 37 | 4.1.3 | పదము యొక్క అర్థాన్ని అవగతం చేసుకొని దానిని వ్యవహారికంగా ఉపయోగిస్తారు. | 11,20,21, 25, 34, 39, 47 |
| 38 | 4.2.1 | ప్రత్యక్ష కృత్యం ద్వారా పద చిత్రాలు మరియు పద క్రీడల ద్వారా కొత్త కొత్త పదాలను సంకలనం చేస్తారు. | 66 |
| 39 | 4.2.2 | ఒక పదానికి బదులుగా పర్యాయ వేరొక పదమును ఉపయోగించి వాక్య లేఖనము చేస్తారు | 2, 66 |
| 40 | 4.2.3 | భాషా క్రీడల ద్వారా అత్యధిక పదాల సంగ్రహణం చేస్తారు. | 2, 35, 49, 53, 66 |
| 41 | 4.2.4 | అనుబంధ పఠణ సాహిత్యం నుండి భాషా క్రీడల ద్వారా కొత్త కొత్త పదాలను సంగ్రహాన్ని అభివృద్ధి చేస్తారు. | 49, 66 |
| 42 | 4.2.5 | పొడుపు కథలను విప్పుతారు. | 17 |
| 43 | 4.3.1 | చదివిన జానపద సాహిత్యంలోని అపరిచిత పదాల జాబితా తయారు చేస్తారు. | 73, 77 |
| 44 | 4.3.2 | భక్తిగీతాలలోని అపరిచిత పదాల అర్థాలను పాఠశాల నిఘంటువు ద్వారా శోధిస్తారు. | 82 |
| 45 | 4.3.3 | జానపద సాహిత్యంలోని అపరిచిత పదాలను కనుగొనును, నిఘంటువును వృద్ధి చేసుకొంటారు. | 29, 77 |
| 46 | 4.3.4 | చదివిన జానపద సాహిత్యమును సొంత భాషలో చెబుతారు. | 29, 77 |
| 47 | 5.1.1 | గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను పరిచయం చేసుకొనును. | 72, 77 |
| 48 | 5.1.2 | గ్రంథాలయంలోని పుస్తకాలను ఇతర పఠన సాహిత్యాలను సొంతంగా రకాల ప్రకారంగా వర్గీకరణ చేస్తారు. | 72, 88 |
| 49 | 5.1.3 | పాఠశాల గ్రంథాలయము నుండి అనుబంధ మరియు సందర్భ పుస్తకాలను తరచుగా తీసుకుంటారు. చదివి తిరిగి యిస్తారు. | 25, 88 |
| 50 | 5.2.1 | గ్రంథాలయములోని పుస్తకాలను చదివి వాటిలోని నచ్చిన భాగాల గురించి చెబుతారు. | 8, 88 |
| 51 | 5.2.2 | తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సహాయంతో ఇ–లైబ్రరీని ఉపయోగిస్తారు. | 32, 72 |
| 52 | 5.3.1 | వార్తాపత్రికలలోని వివిధ వార్తల ముఖ్యాంశాలను/ శీర్షికలను చదువుతారు. | 32 |
| 53 | 5.3.2 | చదివిన వార్తల ఆధారంగా అడిగిన ప్రశ్నలకు జవాబులు చెబుతారు. | 25, 32 |
| 54 | 5.3.3 | సూచనా ఫలకం/గోడ బోర్డుపై వార్తల కత్తిరింపులను ప్రదర్శిస్తారు. | 3, 62, 80 |
| 55 | 5.3.4 | తోటి విద్యార్థులకు వినిన, చదివిన వార్తల గురించి చెప్తారు. | 80 |

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల అధ్యయన అధ్యాపన ప్రక్రియలో **సంకేత భాష** (Sign language) మరియు ఇతర అదనపు అధ్యాయన శాస్త్ర పద్ధతులనుయోగించవలెను. ప్రత్యేకావసరాలుగల విద్యార్థులకు సాధ్యమగు పద్ధతిలో వ్యక్తరచుటకు అవకాశం కల్పించాలి.

# 1 మువ్వన్నియ జెండా

● అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.

గగన వీధి గర్వంగా
ఎగిరిందల్లదిగో
ముచ్చటగా మురువులీను
మువ్వన్నియ జెండా

తరతరాల త్యాగధనుల
తలపించే జెండా
శాంతికి సహనానికి
సంకేతమైన జెండా

ధర్మ చక్రమును ఎదపై
దాల్చి ఎగురు జెండా
కర్మ వీరులకు స్ఫూర్తిని
కల్గించిన జెండా

భారతీయులను ప్రేమతో
బంధించిన జెండా
భరతమాత వాత్సల్యం
పంచిపెట్టు జెండా





గమనిక : ఈ చిత్రంలోని జాతీయ పతాకపు రంగులకు అధికారరీత్యా నిర్ణయించబడిన రంగులకు వ్యత్యాసము ముద్రణలోనిదని గమనించగలరు.



## ఇవి చేద్దాం



### ● మాట్లాడుకుందాం.

1) పాఠశాలలో జెండా ఎగురవేయడం చూశావా? దానిలో ఎన్ని రంగులు ఉంటాయి?

2) మువ్వన్నియ జెండా గర్వంగా ఎక్కడ ఎగురుతుంది?

3) జెండాను ఏ ఏ సందర్భాలలో ఎగురవేస్తారు?

4) మీకు నచ్చిన రెండు గేయాలు/పాటలు పాడి వినిపించండి.

### ● పదాల అర్థాలు తెలుసుకుందాం.

మురువులీను=కాంతులను; మువ్వన్నియ=మూడు రంగులు; సంకేతం=గుర్తు;

స్ఫూర్తి = ఉత్సాహం; దాల్చి=ధరించి; వాత్సల్యం= ప్రేమ;

### ● ఆలోచించండి-చెప్పండి-రాయండి.

1) మువ్వన్నియ జెండా ఎవరిని తలపిస్తుంది?

2) జెండా వేటికి సంకేతం?

3) ధర్మచక్రం ఎవరికి స్ఫూర్తిని కలిగిస్తుంది?

4) భారతీయులకు జెండా ఏమి పంచిపెడుతుంది?

### ● పర్యాయపదాలను తెలుసుకోండి. ఆకృతులు తయారు చేయండి.




1) జెండా – టెక్కెము, ధ్వజము, కేతనము

2) ఎద – ఎడద, డెందము, హృదయము

3) మాత – తల్లి, జనని, అమ్మ

### ● ఈ గేయం ఆధారంగా ద్విత్వ, సంయుక్తాక్షరములు గుర్తించి రాయండి.

ఉదా: ముచ్చటగా – ద్విత్వాక్షరము

గర్వంగా – సంయుక్తాక్షరము

● కింది ఆహ్వానపత్రికను చదవండి. అర్థం చేసుకోండి.

**ఆహ్వాన పత్రిక**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా వందన కార్యక్రమం

తేదీ : 15-8-2026

ముఖ్య అతిథి : మేజర్ ఉమేష్ చంద్ర గారు

సమయం: ఉదయం 8:00 గంటలకు. స్థలం: నగర పాలిక తెలుగు పాఠశాల

ప్రత్యేక ఆకర్షణ : నాలుగవ తరగతి పిల్లలచే కార్యక్రమం

**అందరూ ఆహ్వానితులే**

## భాషను గురించి తెలుసుకుందాం

**ఉపాధ్యాయుడు:** పిల్లలూ! వీటిని చదవండి. ఏమిటో చెప్పండి.

| ట | క | జ | మ |
|---|---|---|---|

**పిల్లలు :** ట క మ జ అనే అక్షరాలు.

**ఉపాధ్యాయుడు :** అవును ఇవి అక్షరాలు మాత్రమే, కానీ ఇప్పుడు కింది వాటిని చదవండి. అవి కూడా అక్షరాలే కానీ వాటికి అర్థం ఉన్నది.

ఉదా: | రా | లే |

ఇలా అర్థాన్ని ఇచ్చే అక్షరాలను, అర్థాన్ని ఇచ్చే కొన్ని అక్షరాల సమూహాన్ని **"పదము"** అంటాము.

ఉదాహరణ : | పో | ఉడత |

**విద్యార్థులకు సూచన :** స్వాతంత్ర్యదినోత్సవం తరువాతి రోజు వార్తాపత్రికల్లోని జెండావందనం గురించిన వార్తలు, ఫోటోల కత్తిరింపులను సేకరించండి. తరగతిగదిలో, సూచనఫలకంపై ప్రదర్శించండి-చర్చించండి.

**ఉపాధ్యాయ సూచన :** విద్యార్థులకు గణతంత్రదినోత్సవంనాడు మహానగరపాలిక కార్యాలయానికి తీసుకెళ్ళి జెండా ఎగరవేత కార్యక్రమాన్ని చూపించండి. తరగతిగదిలో వారి అభిప్రాయాలు వ్యక్తపరచే అవకాశం ఇవ్వండి.

# 2 జింక-నక్క



1. అనగా అనగా ఒక అడవి. ఆ అడవిలో ఒక కాకికి, జింకకు స్నేహం కుదిరింది.



2. అదే అడవిలో ఒక జిత్తుల మారి నక్క కూడా ఉంది. ఏవేవో ఎత్తులు వేసి లాభం పొందటం దాని స్వభావం.




3. ఒకరోజు ఆ నక్క జింకతో... ‘‘ఈ అడవిలో నాకు ఎవరు స్నేహితులు లేరు. అన్నది తర్వాత నీవు నాతో స్నేహం చేస్తావా?’’ అని దీనంగా అడిగింది. అమాయకపు జింక వెంటనే ఒప్పుకుంది.

4. ఈ విషయం జింక తన స్నేహితుడైన కాకితో చెప్పింది. దానికి కాకి ‘‘సరిగ్గా తెలుసుకోకుండా ఎవరిని వెంటనే నమ్మకూడదు.’’ అని సలహా ఇచ్చింది. కానీ జింక ‘‘అలాగేమీ కాదు. పాపం ఆ నక్కకు ఎవరు స్నేహితులు లేరు. మనం స్నేహం చేద్దాం’’ అన్నది.



5. ఒక రోజు నక్క జింకతో కబుర్లు చెబుతూ ''రోజూ నువ్వు ఇక్కడే ఆకులూ అలములు తింటున్నావు. ఇంతకన్నా మంచి పొలము ఉంది! అన్నది.




నక్క పొలాన్ని చూపించింది. జింక ప్రతిరోజూ ఆనందంగా ఆ పొలంలో మేయ సాగింది.



6. అది గమనించిన రైతు, వలపన్ని ఉంచాడు. జింక ఆ వలలో చిక్కుకుంది. నక్క ఏమీ చూడనట్లు పొదలచాటున నక్కి సంతోషంగా చూస్తూ కూర్చుంది



7. జింక కనపడక పోవటంతో కాకి వెతుకుతూ వచ్చింది. వలలో చిక్కిన జింకను చూసింది. జింకతో ''చనిపోయినట్లు కదలకుండా పడుకో'' అన్నది. జింక కాకి చెప్పినట్లే చేసింది.

8. రైతు వలలోని జింకను చూసి చనిపోయిందనుకున్నాడు. వలను తీసివేసాడు. వెంటనే జింక చెంగున ఎగిరి, వేగంగా పరుగెత్తి తప్పించుకుంది.




9. జింక తన తప్పు తెలుసుకుంది. కాకి చెప్పిన మాట విననందుకు క్షమించమన్నది. కాకికి ధన్యవాదాలు చెప్పింది.




నీతి : కొత్తవారి గురించి తెలుసుకోకుండా వెంటనే నమ్మరాదు. మంచి స్నేహితులు ఎల్లప్పుడూ మన మేలు కోరుతారు.

# ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం.**



1) నీకు ఏ ఏ కథల పుస్తకాలు చదవడం ఇష్టం?
2) మీ ఇంట్లో నీకు కథలు ఎవరు చెప్తారు?
3) పొదల చాటున సంతోషించిన నక్కకు ఏమై ఉంటుంది?

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) అడవిలో ఎవరెవరికి స్నేహం కుదిరింది?
2) ''జింక' నక్కల స్వభావాలు ఎటువంటివో నీ సొంతమాటల్లో చెప్పు.
3) 'కాకిలాంటి స్నేహితుడు అందరికి అవసరం' మీ అభిప్రాయం చెప్పండి?
4) జింక ఏ విధంగా తప్పించుకుంది?

- **ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి. రాయండి.**

1) "ఈ అడవిలో నాకు ఎవరు స్నేహితులు లేరు" 2) "మనం స్నేహం చేద్దాం!"

3) "ఎవరిని వెంటనే నమ్మకూడదు." 4) ''చనిపోయినట్లు కదలకుండా పడుకో."

- **కింది వాక్యాలలో తప్పు, ఒప్పులను గుర్తించండి.**



1) తెలివైన జింక వెంటనే ఒప్పుకుంది. ( )
2) ఆ నక్కకు ఎవరు స్నేహితులు లేరు. ( )
3) కాకికి, కోతికి స్నేహం కుదిరింది. ( )
4) జింక కాకి చెప్పినట్టే చేసింది. ( )





- **కింది వాక్యాలకు సరైన విరామ చిహ్నాలు పెట్టి మరలా రాయండి.**

1) అనగనగా ఒక అడవి ..............................
2) నీవు నాతో స్నేహం చేస్తావా ..............................
3) జింక చెంగున ఎగిరి వేగంగా తప్పించుకుంది ..............................
4) ఇంతకన్నా మంచి పొలము వుంది ..............................

- **వచనాలు గుర్తించి రాయండి.**

ఉదా: స్నేహితుడు – స్నేహితులు

1) మాటలు – ................................

2) ఆకులు – ................................

3) కాకి – ................................

4) పొలం – ................................

- **నానార్థాలు తెలుసుకోండి.**

1) మిత్రుడు – సూర్యుడు, స్నేహితుడు

2) గురువు – ఉపాధ్యాయుడు, తండ్రి

3) స్నేహము – మైత్రి, నూనె

- **ఉక్త లేఖనం :**

1) స్వభావం 2) జిత్తుల మారి

3) ధన్యవాదాలు 4) స్నేహితులు

- **కింది చిత్రాలను గీయండి.రంగులు వేయండి.**

కాకి

జింక



- **జింక - నక్క కథను మీ కుటుంబ సభ్యులకు మీ సొంతమాటల్లో చెప్పండి.**
- **జింక-నక్క కథలోని పాత్రల ముఖ తొడుగులు వేసుకోండి. తరగతిలో మీ సొంతమాటల్లో నాటకీకరణ చేయండి.**
- **మరికొన్ని నీతి కథలను తోలు బొమ్మలాట (ఫింగర్ పప్పెట్ షో) గా ప్రదర్శించండి.**
- **గ్రంథాలయానికి వెళ్ళి బాలసాహిత్యంలోని కథలు చదవండి. వాటిలోని నచ్చిన భాగాల గురించి మీ సొంత మాటల్లో చెప్పండి. రాయండి.**

ఉపాధ్యాయ సూచన : పాఠంలో మరికొన్ని పదాలను ఉక్తలేఖనం చేయించండి.

**ఉపాధ్యాయుడు:** కింది ఫలకాలను ఒక్కొక్కరు ఒక్కొక్కటి పట్టుకొని నిలబడండి. మిగతావారు చదవండి. ఏమిటో చెప్పండి.








**పిల్లలు :** పదాలు

**ఉపాధ్యాయుడు :** ఇప్పుడు స్థలాలు మారి చెప్పినట్లు నిలబడండి.








**ఉపాధ్యాయుడు :** ఇప్పుడు చదవండి.

**పిల్లలు :** నక్క జింకను చూసింది.

**ఉపాధ్యాయుడు :** ఇలా అర్థవంతమైన పదాల సమూహాన్ని **వాక్యము** అంటాము.

నక్క జింకను చూసింది.

ఈ వాక్యంలో....

ఎవరు చూసారు → నక్క

దేనిని చూసింది → జింకను

ఏమి చేసింది → చూసింది

అంటే... నక్క = కర్త   జింక = కర్మ   చూసింది = క్రియ

కర్త, కర్మ, క్రియలు ''వాక్యాంగాలు''.

# 3 పచ్చదనం

- అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.



చల్లని నీడలు కావాలంటే!
తీయని ఫలాలు పొందాలంటే!
మొక్కను అక్కున చేర్చాలి!
చక్కగా మొక్కను సాకాలి!!

విరివిగ వానలు కురవాలంటే
చక్కగా పంటలు పండాలంటే!
కుదురుగా చెట్లను పెంచాలి!
కలకాలం రక్షించాలి!!



తీయని తేనెలు కావాలంటే!
వనమూలికలు పొందాలంటే!
వనములు విరివిగా పెంచాలి!
తరువులనూ కాపాడాలి!!

కాలుష్యం పోవాలంటే!
స్వచ్ఛత సాధించాలంటే!
కరువును బాపే తరువులు పెంచీ
పచ్చదనమును నిలపాలి!!

## ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం.**

1) నీవు కుండీలలో ఏఏ మొక్కలు పెంచుతున్నావు? నీవు వాటిని జాగ్రత్తగా చూసుకుంటావా?

2) చెట్ల నీడలో కూర్చుంటే, ఆడుకుంటే నీకు ఎలా ఉంటుంది?

3) మొక్కలను పెంచడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు.

- **అర్థాలు తెలుసుకుంటా.**

వాన = వర్షము; తరువు = చెట్టు; నీడ = ఛాయ; స్వచ్ఛత = శుభ్రత; వనము = అడవి, అరణ్యం; అక్కున = ప్రేమతో దగ్గరకు తీసుకుని; కుదురుగా = నిలకడగా; కలకాలం = ఎల్లప్పుడు, చిరకాలం; విరివిగా = అధికంగా; తరువులు = చెట్లు; కాలుష్యం = మురికి, మాలిన్యం.

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**
  - చెట్ల వలన లాభాలు.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

  - వివిధ రకాల చెట్ల పేర్లు.

..............................................................................................

- **అర్థాలకు వలయం చుట్టండి.**

**1) కాలుష్యం పోవాలంటే**

అ) పంటలు　　ఆ) మురికి　　ఇ) వంటలు

**2) చల్లని నీడలు కావాలంటే**

అ) ఛాయ　　ఆ) శుభ్రత　　ఇ) కరువు

**3) తరువులను కాపాడాలంటే**

అ) వేళ్ళు　　ఆ) పండ్లు　　ఇ) చెట్లు

- **గేయం ఆధారంగా కింది వాక్యాలను క్రమ పద్ధతిలో చెప్పండి-రాయండి.**

1) కరువును బాపేతరువులు పెంచి　　2) కాలుష్యం పోవాలంటే

3) పచ్చదనమును నిలపాలి　　4) స్వచ్ఛత సాధించాలంటే

● ఇచ్చిన పదాలను సరియైనక్రమంలో పెట్టి అర్థవంతమైన వాక్యం తయారుచేసి రాయండి.

1) వెళ్ళాము పాఠశాలలో నిన్న విహారయాత్రకు

2) వ్రాశారు వేసవి అమ్మమ్మ తాతయ్య సెలవులకు ఉత్తరం వస్తామని.

3) కుండీలలోని పోస్తాను మొక్కలను నీరు

● కింద గీత గీయబడిన పదాలకు కుండలీకరణంలోని పర్యాయపదాలలో సరియైన పదాన్ని ఏరి రాయండి. ఆ పదాన్ని ఉపయోగిస్తూ కొత్త వాక్యాలు రాయండి.

( వర్షాలు, పండ్లు, అధికంగా, నిలకడగా)

1) వనములు 'విరివిగా' పెంచాలి.

2) విరివిగ వానలు కురువాలంటే

3) తీయని ఫలాలు పొందాలంటే!

4) కుదురుగా చెట్లను పెంచాలి.



● చర్చించండి:

ఇచ్చిన అంశాలను జట్టులో చర్చించండి. సొంతమాటల్లో చెప్పండి.

1) చెట్లను ఎక్కువగా పెంచాలి. 2) కాలుష్యం ఒక పెద్ద సమస్య.

3) భూమిని మనం ఏ విధంగా పరిరక్షిస్తాం.



● గేయాన్ని చదివి కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

1) ఎండ × .................. 2) తక్కువ × ......................... 3) చేదు × ....................

● మీ పాఠశాలలో జరుపుకున్న పర్యావరణదినోత్సవం.

జూన్ 5 జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నీవు ఏమైనా మొక్కలను నాటావా? ఆ సందర్భంగా అనుభవాన్ని నీ పాఠశాల కుటుంబ సభ్యులతో పంచుకో.

● ఉక్త లేఖనం :

1) పాఠశాలను పరిశుభ్రంగా ఉండాలి. 2) తరగతి గదిలో నిశ్శబ్దం పాటించాలి.

3) వేళకు పాఠశాలకి రావాలి.




**ఉపాధ్యాయుడు:** పిల్లలూ! నేను చెప్పే విధంగా అభినయించి చూపండి.



చప్పట్లుకొట్టండి





నాట్యం చేయండి.





పాట పాడండి.



**ఉపాధ్యాయుడు:** ఇప్పుడు మీరు ఏమి చేశారు?

**పిల్లలు :** మీరు చెప్పిన పని చేశాము.

**ఉపాధ్యాయుడు:** ఇలా పనులను తెలిపే పదాలను '**క్రియలు**' అంటారు.

ఇలాంటి మరికొన్ని పదాలు చెప్పండి.

**పిల్లలు :** తిన్నారు, గెంతారు, పరిగెత్తారు, తాగారు.

# 4 సంఘీభావం

అది జూటూరు ఆశ్రమం. శిష్యులు గురువుగారి ఉపదేశం కొరకు వేచి ఉన్నారు. అంతలో గురువుగారు వచ్చారు.

శిష్యులను పిలిచి కొంత అన్నం ఒక చెట్టు కింద పెట్టించారు. కొద్దిసేపటికి చెట్టు కొమ్మపై వాలిన ఒక కాకి దానిని చూసింది. వెంటనే కావు కావు అని అరిచింది. ఆ కాకి అరుపులకు మిగిలిన కాకులు వచ్చి వాలాయి. అన్నీ కలిసి కడుపునిండా తిన్నాయి. ఈసారి శిష్యులను పిలిచి కొంత చక్కెర తెప్పించి చల్లించారు. కొద్దిసేపటి తర్వాత ఒక చీమ వచ్చి చూసింది. తను చక్కెరను పసిగట్టింది. విషయాన్ని మిగతా చీమలకు చెప్పి తన వెంటపెట్టుకొని వచ్చింది. చీమలన్నీ కలిసి సఖ్యతగా పంచదారను మోసుకెళ్లాయి.



ఆ తరువాత ఒక అన్నం ముద్దను శిష్యులతో బయట పెట్టించారు. ఆ అన్నం ముద్దను అటుగా వెళుతున్న కుక్క చూసింది. మెల్లగా తినడానికి ముందుకు వెళ్లబోతున్న సమయంలోనే మరొక కుక్క కూడా వచ్చింది. భౌ.... భౌ.... అంటూ అటువైపుకి ఉరికింది. రెండు కుక్కలు పోట్లాడుకోవడం మొదలుపెట్టాయి. ఈ కొట్లాటలో అన్నం ముద్ద మొత్తం మట్టిపాలైంది.

అప్పుడు గురువు శిష్యులతో ఇప్పుడు చూసిన జీవులలో వేటికి సంఘీభావం ఉందని మీరు అనుకుంటున్నారు? అని అడిగారు.

సంఘీభావం, ఐకమత్యం కాకులకు, చీమలకు ఉందన్నారు శిష్యులు. కుక్కలది అనైక్యత. కాకులు, చీమల లాగా సమత, మమతలతో సాగితే సంతోషం మనదేనన్నారు గురువుగారు. ఆ రోజుకు వారి ఉపదేశం ప్రత్యక్ష ఉదాహరణతో ముగిసింది. శిష్యులు, గురువుగారు తమ తమ కుటీరాలకు వెళ్లిపోయారు.

## ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1) చీమలు ఆహారాన్ని మోసుకుని వెళ్లడం మీరు చూశారా?
2) సంఘీభావం అంటే ఏమిటి?
3) అందరూ క్రమశిక్షణతో మెలగాలి? ........... నీ అభిప్రాయం.

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**



1) కాకులు ఏ విధంగా ఆహారాన్నితిన్నాయి?
2) సంఘీభావంతో ఉంటే కలిగే లాభం ఏమిటి?
3) చీమలు చక్కెరను ఏ విధంగా మోసుకొని వెళ్ళాయి?
4) అన్నం ముద్ద ఎందుకు మట్టి పాలైంది?
5) గురువుగారు శిష్యులకు ఏమని ఉపదేశించారు?

- **తప్పు, ఒప్పులను గుర్తించండి.**

1) అన్నం ముద్దను శిష్యులతో బయట పెట్టించారు.
2) నిన్నటితో తమ ఉపదేశం ముగిసింది.

- **కింది వాక్యాలను కథ ఆధారంగా వరుస క్రమంలో రాస్తా.**

1) ఆ రోజుకు వారి ఉపదేశం ముగిసింది.
2) ఆ అన్నంముద్దను అటుగా వెళుతున్న కుక్క చూసింది.
3) అది జూటూరు ఆశ్రమం.
4) అన్నీ కలిసి కడుపునిండా తిన్నాయి.

- **సరియైన విరామ చిహ్నాలతో వాక్యాలు అనులేఖనం చేయండి.**

1) శిష్యులు గురువుగారు తమ కుటీరాలకు వెళ్ళిపోయారు
2) వేటికి సంఘీభావమున్నదని మీరు అనుకుంటున్నారు

- **కింది వాక్యాల్లోని గీతగీసిన పదాలు ఏ క్రియలో గుర్తించి రాయండి.**

1) ఒక చీమ <u>వచ్చి</u> <u>చూసింది</u>.
2) చీమలన్నీ పంచదారను <u>మోసుకెళ్ళాయి</u>.



- **కింది వాక్యాల్లో క్రియా పదానికి వలయం చుట్టండి.**

1) గురువు గారి ఉపదేశం కొరకు శిష్యులు వేచి ఉన్నారు.

2) ఈ గురువు గారు శిష్యులచే చక్కెర చల్లించాడు.

3) రెండు కుక్కలు పోట్లాడుకుంటున్నాయి.

- **గీతగీసిన పదాలు ఏ వాచకాలో రాయండి.**

1) అంతలో <u>గురువు</u> గారు వచ్చారు. ..........................

2) అటుగా వెళుతున్న <u>కుక్క</u> చూసింది. ..........................

3) <u>ఉపాధ్యాయురాలు</u> పాఠం బోధిస్తున్నది. ..........................



**సృజనాత్మకత :**

- **ఈ కథను మీ సొంత మాటలలో మీ కుటుంబ సభ్యులకు చెప్పండి .**




**ఉపాధ్యాయుడు:** పిల్లలూ! భాషను గురించి మరికొన్ని విషయాలు తెలుసుకుందామా! మీరు నిన్న ప్రొద్దున నుండి రాత్రి వరకు ఏమేమి పనులు చేశారో చెప్పండి చూద్దాం. మీరు చెప్పేది నేను నల్లబల్ల మీద రాస్తాను.

**విజయ్ కుమార్:** (లేచి నిలుచుని) సార్!

నిన్న ఉదయం లేచి ముఖం కడుక్కున్నాను. పాలు తాగి కొంత సేపు చదువుకున్నాను. తర్వాత స్నానంచేసి పాఠశాల దుస్తులు వేసుకున్నాను. ఫలహారం తిని బడికి వచ్చాను. బడిలో చదువుకొని ఇంటికి వెళ్లాను. బడి బట్టలు మార్చుకొని ఆడుకున్నాను. తర్వాత గృహపాఠం పూర్తిచేసి భోజనం చేశాను. రాత్రికి నాన్న చెప్పిన మహాభారతం కథలు విని నిద్రపోయాను.

**ఉపాధ్యాయుడు:** చాలా చక్కగా గుర్తు చేసుకుని చెప్పావు. ఇప్పుడు విజయ్‌కుమార్ చెప్పిన వాటిలో పనిని తెలిపే పదాలు చెప్పండి.

**పిల్లలు :** ముఖం కడుక్కున్నాను, చదువుకున్నాను, వేసుకున్నాను, వచ్చాను, వెళ్లాను, ఆడుకున్నాను, నిద్రపోయాను.

**ఉపాధ్యాయుడు:** ఇవి పని పూర్తి అయినట్లు తెలుపుతున్నాయి. కాబట్టి వీటిని **''సమాపక క్రియలు''** అంటారు.

**ఉపాధ్యాయుడు :** ఇప్పుడు నేను ఎర్ర చాక్ పీస్ తో కింద గీత గీసిన క్రియా పదాలను గమనించి చూడండి.

ఉదా: **లేచి, తాగి, చేసి, తిని, విని.**

ఈ క్రియలు పని పూర్తి అయినట్లు తెలపటం లేదు. అసంపూర్ణంగా ఉన్నాయి.

కాబట్టి వీటిని **''అసమాపక క్రియలు''** అంటారు.

# పొడుపు కథలు

(ఉపాధ్యాయుడు తరగతి గదిలోనికి ప్రవేశించగానే విద్యార్థులందరూ లేచి నమస్కారం చేస్తారు.)

**ఉపాధ్యాయుడు :** నమస్కారం. కూర్చోండి. 'ఈరోజు తెలుగు భాషా సమితి కార్యక్రమం జరుగబోతుంది. దీని కొరకు మనం డిజిటల్ తెరమీద ఒక సరదా చూద్దామా!

మెదడుకు పదును పెట్టేవి పొడుపు కథలు. పొడుపు కథను అడగటాన్ని **'పొడవడం'** అంటారు. జవాబు చెప్పటాన్ని **'విప్పటం'** అంటారు. ఇప్పుడు తెరమీద ఒకటి తరువాత ఒకటిగా పొడుపు కథలు చూపుతాను. వాటిని చదివి జవాబులు చెప్పండి. (తెరమీద పొడుపు కథ, కనిపించింది)

తెరమీద చూసి ఏమిటో చెప్పుకోండి?




**రవి :** నాకు తెలుసు! తెలుసు!. **పనసపండు** సర్.

**ఉపాధ్యాయుడు :** శభాష్!,. (తెర మీద ఇంకొక పొడుపు కథ కనిపించింది.)

**''పొట్టి వాడికి పుట్టెడు అంగీలు''** చెప్పండి చూద్దాం?

**మధుర :** నేను చెబుతాను. అది **''ఉల్లిపాయ''** ఔనా! సర్

**ఉపాధ్యాయుడు:** మీరు చాలా బాగా చెబుతున్నారు.

లత: సర్! నేను ఒకటి అడగనా

ఉపాధ్యాయుడు: పిల్లలూ! లత పొడుస్తున్న పొడుపుకథను విప్పండి.

లత: **''మా అవ్వ చీర మడత పెట్టలేము,**
**మా తాత డబ్బు లెక్క పెట్టలేము''.**

ఖాదర్: నేను చెబుతా, నేను చెబుతా. **ఆకాశం, నక్షత్రాలు.**

వినయ్: ఇప్పుడు నేను పొడుస్తా.

**''చెయ్యనికుండ, వెయ్యని సున్నం,**
**పొయ్యని నీరు- తియ్యగా నుండు.''**

పల్లవి: ఏంటబ్బా! అది ఆ... **కొబ్బరికాయ.**

ఉపాధ్యాయుడు: ఇప్పుడు తెరపై కొన్ని చిత్రాలు చూపుతాను, వాటికి పొడుపు కథలు పొడవండి చూద్దాం.



ఉపాధ్యాయ సూచన: ఈ రోజు జరిగిన తెలుగు భాషా సమితి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చాల ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదే విధంగా తరువాత జరగబోయే తెలుగు భాషా సమితి కార్యక్రమంలో జాతీయాలు, సామెతల గురించి తెలుసుకుందాం.

# 5 దినచర్య

(ప్రవళిక పరుగు పరుగున పిన్ని దగ్గరకు వచ్చింది.)

**ప్రవళిక:** పిన్నీ! బాలల దినోత్సవం బహుమతిగా నా కొరకు బాబాయి ఈ నోటు పుస్తకము ఇచ్చారు. చూడు చక్కగా ఉంది కదూ. దీంట్లో ఏవో అంకెలు, పేర్లు ఉన్నాయి.




**పిన్ని:** ఇది దినచర్య పుస్తకం. దీనిని దినవహి లేదా డైరీ అని కూడా అంటారు. ఇందులో తేదీ, వారం, నెలల పేర్లు ఉంటాయి:

**ప్రవళిక:** మరి దీనిలో ఏం రాయాలి? ప్రశ్న-జవాబులు రాసుకోవచ్చా?

**పిన్ని:** (నవ్వుతూ) సరే డైరీ ఎలా రాయాలో నీకు చెప్తాను. పద మనం అరుగు మీద కూర్చుని నింపాదిగా మాట్లాడుకుందాం.

(ప్రవళిక, పిన్ని ఇద్దరు అరుగు మీద కూర్చుంటారు.)

**ప్రవళిక :** చెప్పు పిన్నీ! నాకు తెలుసుకోవాలని ఆత్రుతగా, కుతూహలంగా ఉంది.

**పిన్ని:** సరే విను. డైరీ అంటే దినచర్య. మనం రోజులో జరిగిన విషయాల గురించి రాసే

పుస్తకం. డైరీ రాసేముందు ఆ రోజు తేదీ, ఆ పుట తీసుకోవాలి. సమయం కూడా రాసుకోవచ్చు. ఈరోజు ఉదయాన్నే లేచాను. పాఠశాలకు వెళ్ళాను. మా ఉపాధ్యాయులు జలచక్రం పాఠం చెప్పారు. కొత్త విషయం తెలుసుకున్నాను.

**ప్రవళిక:** పిన్నీ! ఇలా చదువు గురించే రాసుకోవాలా?

**పిన్ని:** చదువు గురించే కాదు. నీ స్నేహితుల గురించి, ఆ రోజు జరిగిన ముఖ్య విషయాలు, సంఘటనలను, నీ అనుభవం గురించి కూడా రాసుకోవచ్చు. ఇలా ఒక రోజులో జరిగిన సంఘటనలు రాసుకోవచ్చు.

**ప్రవళిక:** అలాగా పిన్నీ భలేగా వుంది! ఇలా ప్రతిరోజూ రాయడం వలన ప్రయోజనాలు ఏమిటీ?

**పిన్ని:** దినచర్య రాయడం ఒక మంచి అలవాటు, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. రచనా సామర్థ్యం పెరుగుతుంది. మన ఆలోచనలను, హావభావాలను వ్యక్తపరచవచ్చు. మనం చేసే మంచి, చెడు పనులను తెలుసుకోవచ్చు. మనం రాసుకున్న విషయాలను భవిష్యత్తులో చదువుకొని మనల్ని మనం సరిచేసుకోవచ్చు.

**ప్రవళిక:** ధన్యవాదాలు పిన్ని. నాకు దినచర్య రాయడం, దాని లాభాలను గూర్చి నేర్పించారు.




- **మాట్లాడుకుందాం.**



1) దినమంతా నీవు చేసిన పనులు నీకు జ్ఞాపకం ఉంటాయా?

2) మీ నాన్నగారు ఎప్పుడైనా తన దినచర్య ను రాయడం చూశావా?

3) నీవు సంతోషకరమైన విషయాలు ఎప్పుడైనా రాసి ఉంచావా?

- **అర్థాలు తెలుసుకుంటా.**

ఆత్రుత = ఉత్సాహము, తొందర; కుతూహలం = తెలుసుకోవాలని ఆతృత, అభిలాష=కోరిక; భవిష్యత్తు = రాబోవుకాలము; బహుమతి = కానుక; నింపాదిగా = నెమ్మదిగా, మెల్లగా ; ప్రయోజనము = లాభం; హావభావాలు = భావప్రకటనలు.

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) ప్రవళికకు బాబాయి ఏ బహుమతిని ఇచ్చారు?

2) దినచర్య పుస్తకం అంటే ఏమిటి?

3) దినచర్య పుస్తకానికి గల పేర్లు.

4) దినచర్య పుస్తకంలో ఏమేమి రాసుకోవచ్చు?

5) దినచర్య రాయడం వలన ఏయే ప్రయోజనాలు ఉన్నాయి?




- **సరియైన అర్థాన్నిచ్చే పదానికి వలయం చుట్టండి.**

**1) బహుమతి అంటే ..............................**

అ) ధనం     ఆ) కానుక     ఇ) నీరు

**2) అభిలాష అంటే .................................**

అ) అంకె     ఆ) తొందర     ఇ) కోరిక

**3) రాబోవు కాలం అంటే .............................**

అ) వర్తమానకాలం     ఆ) భవిష్యత్తుకాలం     ఇ) భూతకాలం

- **కింది పదాలలో నామవాచక, సర్వనామ పదాలను ఏరి రాయండి.**

ఇది, పిన్ని, నీకు, మనం, బాబాయి, పాఠశాల

- **కింది వాక్యాలలోని సమాపక, అసమాపక క్రియలను గుర్తించి పట్టికలో రాయండి.**

1) గోపి ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంకాలం ఇంటికి వచ్చాడు.

2) నేను మా బాబాయి ఊరికి వెళ్లాను.

3) అమ్మ, నాన్న పెందలకడనే నిద్రలేచి వంట చేశారు.

4) మా ఉపాధ్యాయులు ఇంద్రధనుస్సు గురించి చెప్పి చిత్రాలనుకూడా చూపారు.

| సమాపక క్రియ | అసమాపక క్రియ |
|---|---|
| | |

- **కింది వాక్యాలు చదవండి, విరామచిహ్నాలతో సహా తప్పులు లేకుండా అనులేఖనం చేయండి.**

1) దీంట్లో ఏవో అంకెలు, పేర్లు ఉన్నాయి.

2) పిన్నీ! ఇలా చదువు గురించి రాసుకోవాలి?

● కింది పర్యాయపదాలు గమనించండి. వాటిని ఉపయోగిస్తూ వాక్యాలు రాయండి.

1) ఆత్రుత – ఆరాటం, తొందర, ఆసక్తి
2) సామర్థ్యం – యోగ్యత, నైపుణ్యం, పనితనం
3) ధన్యవాదాలు – కృతజ్ఞతలు, వందనాలు, అభినందనలు.

● కింది వాక్యాల్లో వాక్యాంగాలు గుర్తించండి.

1) బాబాయి డైరీని ఇచ్చారు.
2) నేను దినచర్యను రాసాను.



● నమూనా చూడండి. తెలుసుకోండి. దినచర్య రాయండి.

**తేదీ:** 14.11.2026 **సమయం:** సాయంత్రం 6 గంటలు.

మా పాఠశాలలో బాలలదినోత్సవం బాగా చేశారు. సరదాగా గడిపాము. పాటల పోటీలలో నాకు రెండవ బహుమతి వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. నా స్నేహితురాలు మేరీకి జ్వరం వచ్చిందని పాఠశాలకు రాలేదు. నాకు బాధ అనిపించింది. బాబాయి నాకు ఒక అందమైన డైరీ బహుమతిగా ఇచ్చారు. పిన్ని డైరీ ఎలా రాయాలో నేర్పింది. ఈ రోజు నుండి రోజూ నేను డైరీ రాస్తాను.

● నీవు, నీ స్నేహితుడు నాలుగు రోజులు దినచర్య రాయండి. మీ అనుభవాలను గురించి చర్చించండి. సంభాషించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

● పాఠంలోని... 'దినచర్య రాయడం ఒక.... మనం సరిచేసుకో వచ్చు, అను పరిచ్ఛేదాన్ని గమనించండి. ఖాళీలు పూరించండి.

**ఉదా:** జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

1) ..................................లో చదువుకొని మనల్ని మనం సరి చేసుకోవచ్చు.

2) మనం చేసే ................., ................. పనులు తెలుసుకుంటాం.

3) మన................., ................. వ్యక్త పరచడం నేర్చుకోవచ్చు.

4) రచనా .................................. పెరుగుతుంది.




ఉపాధ్యాయుడు: జావీద్! నువ్వు క్రియాపదాన్ని ఉపయోగిస్తూ ఒక వాక్యం చెప్పు.

గురువుగారు పాఠం చెప్పారు.

ఉపా: సరళా! దీనిలో వాక్యంగాలను చెప్పు.

గురువుగారు అను పదము కర్తను, 'పాఠం' అను పదము 'కర్మ'ను, 'చెప్పారు' అను పదము క్రియను బోధించుచున్నవి.

ఉపా: ఈ వాక్యంలో క్రియ కర్మతో కూడి యున్నది. అందువల్ల ఈ క్రియను 'సకర్మక క్రియ' అంటారు.

రాము : నువ్వు ''బాబాయి ఇచ్చారు'' అను వాక్యంలోని వాక్యాంగాలను చెప్పు.

రాము : ''బాబాయి'' అను పదము 'కర్త'ను, 'ఇచ్చారు' అను పదం క్రియను బోధించుచున్నవి.

ఉపా: ఈ వాక్యంలో 'కర్మ'ను తెలియజేయు పదములేదు. కాబట్టి 'కర్మ' లేని క్రియను 'అకర్మకక్రియ' అంటారు.

● కింది వాక్యాలలో సకర్మక, అకర్మక క్రియలు గుర్తించండి.

1) ప్రవళిక దినచర్యను రాసింది.
2) బాబాయి ఇచ్చారు.
3) ఉపాధ్యాయులు పాఠాన్ని చెప్పారు.
4) పాఠశాలకు వెళ్ళాను.

# 6 కంప్యూటర్ పిల్లలం

- అభినయంతో పాడుదాం.



కంప్యూటర్ పిల్లలం
ఈ కాలపు వెలుగులం
చూసింది విన్నది
వెంట వెంటనే మా సొంతం
బట్టీపట్టి చదవము మేము
చేయడం ద్వారా నేరుస్తాం
అమ్మభాష తెలుగుతో పాటు
అన్యభాషలు నేర్చేస్తాం



చిక్కు లెక్కలు విప్పినట్టి
రామానుజన్,
ప్రయోగాలు చేసినట్టి
నోబెల్ విజేత సి.వి.రామన్



అడుగుజాడలలో
నడిచే మేము
చరిత్ర అంతా తిరగేసి
కొత్త చరిత్ర రాసేస్తాం.





## ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం.**

1) మీరు పాఠశాలలో ఎన్ని పుస్తకాలు చదువుతారు?

2) పద్యాలు, గేయాలు ఎలా నేర్చుకుంటారు?

3) మీ పాఠశాలలోని కంప్యూటర్‌ను చూశారా?

- **అర్థాలు తెలుసుకుంటా.**

బట్టీ పట్టి = కంఠస్థము చేసి; అన్యభాషలు = మాతృభాషకాని ఇతర భాషలు

- **ఆలోచించండి - చెప్పండి - రాయండి.**

1) బట్టీపట్టుట అంటే ఏమిటి?

2) మీరు చదువుకొనే అన్య భాషలు ఏవేవి?



- **ఖాళీలు పూరించండి.**

1) కంప్యూటర్ పిల్లలం ఈ కాలపు ..............................

2) బట్టీపట్టి .............................. మేము.

- **కింది వాక్యాలలో తప్పు, ఒప్పులు గుర్తించండి. తప్పు వాక్యాన్ని సరిచేసి మరలా రాయండి.**

1) అమ్మభాష ఆంగ్లంతో పాటు అన్యభాషలు నేర్చేద్దాం.

2) పుస్తకాలు అంతా తిరగేసి కొత్త చరిత్ర రాసేస్తాం.

- **గేయంలోని ప్రాసపదాలు ఏరిరాయండి.**

### తెలుసుకుందాం.

1) కంప్యూటర్ యొక్క భాగాలను ఉపయోగాలను గురించి అంతర్జాలం ద్వారా తెలుసుకోండి.

2) రామానుజన్, సి.వి. రామన్ గురించి పాఠశాల గ్రంథాలయం నుండి పుస్తకాలు తీసుకొని తెలుసుకోండి.

3) గోడ పత్రికలో కంప్యూటర్ యొక్క వివిధ భాగాలను చూపే చిత్రాలను సేకరించి గోడ పత్రికలో అతికించి తరగతి గదిలో ప్రదర్శించండి.

**ఉపాధ్యాయ సూచన:** గేయంలోని "చిక్కు లెక్కలు విప్పినట్టి ...................... కొత్త చరిత్ర రాసేస్తాం" వరకు ఉక్తలేఖనం రాయించండి.

● కింది గోడ పత్రికలోని నియమాలను గమనించండి. పాటించండి.




## భాషను గురించి తెలుసుకుందాం

● కింది చిత్రాన్ని, చిత్రం చుట్టూ ఉన్న పదాలను గమనించండి.




● చుట్టూ ఉన్న పదాలు అన్నీ 'గులాబి' అనే నామవాచకం యొక్క విశేషాలను తెలియజేస్తున్నాయి.

● ఇట్టి పదాలు **విశేషణములు.**

● **నామ విశేషణం!** విరిసిన గులాబి బాగుంది.
ఇక్కడ 'విరిసిన' అనేది 'గులాబి' అనే నామవాచకాన్ని వర్ణించే నామ విశేషణం.
**క్రియా విశేషణం** : గుర్రం వేగంగా పరుగెత్తింది.
ఇక్కడ 'వేగంగా' అనేది 'పరుగెత్తింది' అనే క్రియను వర్ణించే క్రియా విశేషణం.

# 7 నిజాయితీ

తొట్టెంపూడి గ్రామంలో శివయ్య అనే చిన్నపాటి రైతు ఉన్నాడు. ఆయనకు రెండు ఎకరాల పొలం, ఎద్దులు ఉన్నాయి. కష్టపడి పని చేస్తుంటాడు. సంతృప్తిగా జీవిస్తుంటాడు. ఒకరోజు పొలం దున్నుతుంటే నాగలికి ఠంగుమని ఏదో తగిలింది. నాగలిని పక్కకు మళ్ళించాడు. పారతో మెల్లగా తవ్వుతూ, మట్టిని తీస్తూంటే ఒక బిందె బయటపడింది.



బిందె మూతతీసి చూస్తే ఏముంది! ధగధగా మెరిసే రత్నాల నగలు. ఆశ్చర్యంతో కాసేపు అలాగే చూస్తుండిపోయాడు. మెల్లగా తేరుకొని తలపాగాను భుజం మీది కండువాను బిందె మీద కప్పాడు. గట్టుమీద కూర్చుని ఆలోచిస్తూ ఉండిపోయాడు.

ఇంతలో అతని భార్య గౌరమ్మ భోజనం తీసుకుని పొలానికి వచ్చింది. దీర్ఘంగా ఆలోచిస్తున్న భర్తను చూసింది. ఏమిటి సంగతి? ఆరోగ్యం బాగుందా? అని అడిగింది. బాగానే ఉన్నాను. దీనిని చూడు అంటూ బిందెను చూపాడు. ఆమెకు ఆశ్చర్యంతో నోట మాట రాలేదు. తర్వాత జరిగినదంతా తెలుసుకొని, మరి ఇప్పుడు దీనిని ఏం చేద్దాం అన్నది. అదే నేను ఆలోచిస్తున్నాను. నాకు ఒక ఆలోచన వచ్చింది. మన ఊరి పెద్దల దగ్గరకు తీసుకెళదాం. వాళ్లేం చెప్తారో చూద్దాం అన్నాడు. నిజమే ముందు వాళ్ళ దగ్గరకు వెళదాం అన్నది. శివయ్య, గౌరమ్మ ఇద్దరూ ఊరి పెద్దల దగ్గరకు వెళ్లారు. జరిగినది అంతా చెప్పారు. బిందెను చూపారు. వాళ్ళు కూడా



చాలా ఆశ్చర్యపోయారు. అంతకన్నా ఎక్కువగా శివయ్య దంపతులు ఆ బిందెను వాళ్ళ దగ్గరకు తీసుకురావడం గురించి చకితులయ్యారు.

నీ పొలంలో నీకు దొరికింది మా దగ్గరకు తెచ్చావేం? అని అడిగారు. శివయ్య అయ్యలారా! ఇది నా కష్టార్జితం కాదు. మేమిద్దరం శ్రమపడి సంతోషంగా, తృప్తిగా జీవిస్తున్నాం. అంతే చాలు. అన్నాడు. గౌరమ్మ కూడా అవునయ్యా అంటూ వంత పలికింది. అయితే వీటితో ఇప్పుడు ఏమి చేయాలంటారో మీరే చెప్పండి అని పెద్దలు వారిని అడిగారు.

మన ఊరి పిల్లలు చదువు కోసం ఎంతో దూరం నడిచి వెళ్ళాల్సి వస్తుంది. ఈ ధనంతో ఒక బడి కట్టించండి. చక్కని గ్రంథాలయం పెట్టించండి. మన పిల్లలు చదువుకుంటే ఊరి భవిష్యత్తు బాగుపడుతుంది. ఉచిత వైద్య సదుపాయాలు కలిగిస్తే ఊరు ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యమే కదా మహాభాగ్యం. ఊరంతా సంతోషంగా ఉంటే అంతకన్నా కావాల్సింది ఏముంది? అన్నాడు శివయ్య. ఊరి పెద్దలందరూ శివయ్య నిజాయితీకి ఎంతో సంతోషించారు.



అంతా వింటున్న గ్రామ పెద్దలు, గ్రామస్తులు అందరూ శివయ్య, గౌరమ్మలను పొగుడుతూ చప్పట్లు చరిచారు.

త్వరలోనే ఆ చిన్న గ్రామంలో ఆటస్థలం, ఉద్యానవనంతో కూడిన ఒక చక్కని పాఠశాల, గ్రంథాలయ భవనం, వైద్యశాల నెలకొన్నాయి. ఊరి వారందరూ శివయ్య, గౌరమ్మలతో వాటికి ప్రారంభోత్సవం చేయించారు.

**నీతి:** నిజాయితీగా ఉంటే గౌరవ మర్యాదలు వాటంతట అవే వస్తాయి.

# ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1) నీవు పొలానికి ఎప్పుడైనా వెళ్ళావా?
2) రైతు పొలాన్ని దున్నడం చూశావా?
3) రైతు పొలాన్ని దున్నడానికి ఏమేమి ఉపయోగపడతాయి?
4) శివయ్య పొలం దున్నుతుంటే ఏమైంది?
5) నీకు ఏమైనా దొరికితే ఏం చేస్తావు?



- **ఆలోచించండి- చెప్పండి- రాయండి.**

1) శివయ్య నాగలిని ఎందుకు పక్కకు మళ్ళించాడు?
2) తవ్వుతూ మట్టిని తీస్తున్న శివయ్యకు ఏమి కనబడింది? అందులో ఏమి ఉన్నాయి?
3) నగలతో ఉన్న బిందెను ఎవరి దగ్గరకు తీసుకెళ్లారు?
4) నీ పొలంలో నీకు దొరికింది మా దగ్గరకు ఎందుకు తెచ్చావు అన్న పెద్దలతో శివయ్య ఏమన్నాడు?
5) ధనంతో ఏమి చేయమని శివయ్య, గౌరమ్మ గ్రామపెద్దలను కోరారు?

- **ఇచ్చిన పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించి రాయండి.**

1) ధగధగ మెరయు .................. 2) వంత పలుకు ......................

3) దీర్ఘంగా ఆలోచించండి. 4) చప్పట్లు చరచు.

- **కింది వాక్యాలలో గీతగీసిన పదాలకి అర్థాలు ఇవ్వబడినవి. వాటిలో సరియై అర్థానికి వలయం చుట్టండి.**

**1)** గ్రామంలో శివయ్య అనే చిన్నపాటి <u>రైతు</u> ఉన్నాడు.

| అ) వ్యవసాయదారుడు | ఆ) శిస్తు వసూలు చేయువాడు | ఇ) సేవకుడు |
|---|---|---|

**2)** రైతు <u>సంతృప్తిగా</u> జీవిస్తుంటాడు.

| అ) దుఃఖంగా | ఆ) బాధగా | ఇ) తృప్తికరంగా |
|---|---|---|

**3)** ఆ గ్రామంలో పాఠశాల, గ్రంథాలయ భవనం, వైద్యశాల <u>నెలకొన్నాయి</u>.

| అ) ఏర్పాటుచేయబడ్డాయి | ఆ) నిర్మించబడలేదు | ఇ) స్థాపితంకాలేదు |
|---|---|---|

**4)** ఆ బిందెను వాళ్ళ దగ్గరకు తీసుకురావడం గురించి <u>చకితులయ్యారు</u>.

| అ) చేష్టలు లేనివారయ్యారు | ఆ) ఆశ్చర్యపోయారు | ఇ) మూగవారయ్యారు |
|---|---|---|

- పాఠంలోని ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు రాయండి.

  ....................................................................................................................................................

- కింది వాక్యాల్లోని సకర్మక, అకర్మక క్రియలు గుర్తించి రాయండి.

ఉదా: శివయ్య బిందె మీద తలపాగా కప్పాడు. – సకర్మకక్రియ.

1) గౌరమ్మ చూసింది – ......................

2) ఊరి పెద్దలు బిందెను చూసి చకితులయ్యారు – ......................

3) నేను ఆలోచిస్తున్నాను – ..............................

4) శివయ్య నాగలిని పక్కకు మళ్ళించాడు – ...........................



- కింది వాక్యాల్లో విశేషణాలను గుర్తించి రాయండి.

1) పారతో మెల్లగా త్రవ్వాడు.

2) బిందెలో ధగధగ మెరిసే రత్నాల నగలున్నాయి.

- చిత్రాలను చూచి వాటి పేర్లు రాయండి.

పొలం పనిలో రైతుకు ఉపయోగపడే పనిముట్ల చిత్రాలను చూచి వాటి పేర్లు రాయండి.



**సృజనాత్మకత :**

- రైతు పొలములో విత్తే విత్తనము నుండి ధాన్యం మనకు చేరే వరకు వివిధ దశలు మీ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోండి. మీ సొంతమాటలలో ఆరు నుండి ఎనిమిది వాక్యాలలో రాయండి.

  ....................................................................................................................................................

  ....................................................................................................................................................

  ....................................................................................................................................................

  ....................................................................................................................................................

- కింది పదాలకు పర్యాయ పదాలు నిఘంటువులో వెతుకుతా. రాస్తా.

1) రైతు, 2) భోజనం, 3) చదువు, 4) ఆట, 5) భవిష్యత్తు.

# భాషను గురించి తెలుసుకుందాం

| జరిగిన పనిని తెలియజేయుకాలము | జరుగు చున్న పనిని తెలియజేయుకాలము | జరుగ బోవు పనిని తెలియజేయుకాలము |
| --- | --- | --- |
| **భూతకాలము** | **వర్తమానకాలము** | **భవిష్యత్కాలము** |
| పుస్తకములు సంచిలో పెట్టెను. | పుస్తకములు సంచిలో పెట్టుచున్నాడు. | పుస్తకములు సంచిలో పెట్టబోవుచున్నాడు. |



| | | |
| --- | --- | --- |
| నీరు తాగెను | నీరు తాగుచున్నది | నీరు తాగబోవుచున్నది |





| | | |
| --- | --- | --- |
| భుజించారు | భుజిస్తున్నారు | భుజించబోవు చున్నారు |

# 8 దాగుడుమూతలు ఆట

ఇది పిల్లలందరూ అందరూ కలిసి చలాకీగా ఆడే ఆట. ఈ ఆటలో ఒకరు గోడ లేదా చెట్టును ఆనుకొని కళ్ళు మూసుకుంటారు. సుమారు 1 నుండి 20 అంకెలు లెక్కపెడతారు లేదా దాగుడుమూతల పాట పాడుతారు.




ఆ సమయం లోపల మిగతావారు పరుగు పరుగున వేరువేరు చోట్లలో దాక్కుంటారు. పాట పూర్తవగానే కళ్ళు మూసుకున్న వారు కళ్ళు తెరచి దాక్కొన్న వాళ్ళను వెతకడం మొదలు పెడతారు. ఎవరు తనకు ముందుగా కనబడతారో వారి పేరును చెబుతారు. వారు అవుట్ అయినట్లు. ఈ విధంగా దాక్కున్న వాళ్ళందరినీ అవుట్ చేయాలి. అందరిని అవుట్ చేసినచో మొదట అవుట్ అయిన వారు తరువాత కళ్ళు మూసుకొని ఆటను మొదలు పెట్టాలి. ఒకవేళ అందరినీ అవుట్ చేయలేక పోతే మిగిలిన వారిని బయటికి రమ్మని పిలవాలి. ఆట అతనే తిరిగి మొదలు పెట్టాలి. ఈ విధంగా పిల్లలందరూ సంతోషంగా, సరదాగా ఆడే ఆట ఇది. దీని వల్ల మెదడు చురుకుగా పని చేస్తుంది.

# ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం.**

1) నీవు ఏ ఏ ఆటలు ఆడతావు?

2) దాగుడుమూతలు ఆట నీకు నచ్చిందా నీవు ఎప్పుడైనా ఆట ప్రారంభించావా?

3) పిల్లలందరూ కలిసి ఆడే కొన్ని ఆటల పేర్లు చెప్పండి.

- **పదాలకు అర్థాలు తెలుసుకుంటా - సొంత వాక్యాల్లో ఉపయోగించి రాస్తా.**

<u>చలాకీగా</u> = చురుకుగా, తెలివిగా; <u>సరదాగా</u> = సంతోషంగా, ముచ్చటగా.

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) ఆటలు ఆడటం వలన లాభాలు 2) "మీ పాఠశాలలో క్రీడాదినోత్సవం" సంభాషణ రూపంలో రాయండి.

- **కింది వాక్యాలను సరైన ఆట క్రమంలో రాయండి.**



1) ఎవరు తనకు ముందుగా కనబడితే వారి పేర్లు చెబుతారు.

2) సుమారుగా 1 నుండి 20 అంకెలు లెక్కబెడతారు లేదా పాట పాడుతారు.

3) అందరినీ అవుట్ చేస్తే మొదట అవుట్ అయినవారు ఆటను ప్రారంభిస్తారు.

4) ఒకరు గోడను లేదా చెట్టును ఆనుకొని కళ్ళు మూసుకుంటారు.

5) ఆ సమయంలో మిగతావారు పరుగు పరుగున వేరువేరు చోట్ల దాక్కుంటారు.

6) ఇలా అందరినీ అవుట్ చేయాలి లేకపోతే తనే మళ్ళీ ఆటను ప్రారంభించాలి.

- **కాలములు గుర్తించి రాయండి.**

1) పిల్లలు వేరువేరు చోట్లలో దాక్కున్నారు. 2) ఆట అతనే తిరిగి మొదలు పెట్టారు.

3) పిల్లలు దాగుడుమూతల ఆట ఆడుచున్నారు.



- చిత్రాలను చూస్తా. వాక్యాలలో రాస్తా. క్రియలకు గుండ్రం చుడతా.



ఉదా: పాప పలక మీద (రాస్తున్నది.)



.................................................



.................................................



.................................................

- నీకు నచ్చిన ఆటగురించి స్నేహితునితో సంభాషించు.

## సృజనాత్మకత

కింది గడినుడిలో ఆటల పేర్లు గుర్తించండి-రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | చ్చె | న | గా | య | లు | లం |
| క్రి | దా | పై | ★ | స్కి | ★ | గ |
| కె | గు | కుం | క | ప్పిం | ★ | డి |
| ట్ | డు | ఠ | బ | గ్ | ★ | ★ |
| ★ | మూ | పా | డ్డీ | క్యా | ర | మ్ |
| హా | త | ళి | చ | ద | రం | గం |
| కీ | లు | ★ | ★ | ★ | ఖో | ఖో |




వాక్యములు బోధించు అర్థమునుబట్టి నాలుగు రకములుగా విభజింపబడినవి.

కింది వాక్యాలు గమనించండి.

- **మబ్బులు వానను కురిపిస్తాయి. (నిశ్చయము)**
- **సూర్యుడు తూర్పున ఉదయించును. (సత్యము)**

ఒక సత్యమును గాని, నిశ్చయమును గాని తెలిపే ఇటువంటి వాక్యములను **నిశ్చయార్థక వాక్యములు** అంటారు.

- **ఆమె ఇంటికి వెళ్ళలేదు.**
- **వాడు బడికి రాలేదు.** – ఈ వాక్యములు వ్యతిరేకమైన అర్థమును తెలుపుచున్నవి కదా.

ఇటువంటి వాక్యములను **వ్యతిరేకార్థక వాక్యములు** అంటారు.

నీవు ఎక్కడకు వెళ్ళావు ?

ఆమె ఏమి చేయుచున్నది ? – ఈ వాక్యములు ప్రశ్నించుచున్నవి.
ఇట్టి వాక్యములను **ప్రశ్నార్థక వాక్యములు** అంటారు.

- **ఆహా ! ఏమా పూవుల అందము.**
- **అబ్బో ! ఆ తోట ఎంత అందముగా ఉన్నది.**

ఈ వాక్యములు ఆశ్చర్యమును తెలియజేయుచున్నవి.

ఇట్టి వాక్యములను **ఆశ్చర్యార్థక వాక్యములు** అంటారు.

**వాక్య రకములు :**

- నిశ్చయార్థక వాక్యములు
- వ్యతిరేకార్థక వాక్యములు
- ప్రశ్నార్థక వాక్యములు
- ఆశ్చర్యార్థక వాక్యములు

**కింది వాక్యాలు ఏ రకమునకు చెందినవో రాయండి.**

1) ఇక్కడ ఏవో అడుగుజాడలు కనిస్తున్నాయి.

2) ఆహా ! ఆ ఇంద్రధనస్సు ఎంత అందముగా ఉన్నదో !

3) ఒకేసారి లోపలికి వెళ్ళటం మంచిది కాదు.

4) నీకు ఏ ఆట అంటే ఇష్టం ?

# 9 కొంగతల్లి

- అభినయంతో రాగయుక్తంగా పాడండి



కొంగతల్లీ చెట్టు మీదా
గూడు కట్టిందీ

గూడూ కట్టీ అందులోనా
గుడ్డూ పెట్టిందీ



గుడ్డూ పొదిగీ కొంగా
తల్లీ పిల్లను చేసిందీ



కొంగా తల్లీ కొంగా పాపనూ
ప్రేమగా పెంచిందీ

కొంగాపాపకూ నిద్రావస్తే
జోలా పాడిందీ....



కొంగాతల్లీ చెరువుకు వెళ్ళీ
చేపనూ తెచ్చిందీ

కొంగా పాపకు ఆకలైతే
చేపనూ పెట్టింది.



కొంగాతల్లీ కొంగా పాపకు
ఆటలూ నేర్పిందీ.



కొంగాతల్లీ కొంగా పాపకు
పాటలూ నేర్పింది .

కొంగా పాపకూ రెక్కలు రాగా
ఎగురుట నేర్పిందీ.



వానాకాలమూ ముసురుకు రాగా
వేటలు నేర్పిందీ

కొంగ పాపా ఎదిగీ ఎదిగీ
కొంగై పోయిందీ



ముసలీ తల్లికీ అప్పుడూ
తానే తల్లై పోయిందీ.

- **మాట్లాడుకుందాం**

1) మీకు తెలిసిన/మీరు చూసిన కొన్ని పక్షుల పేర్లు చెప్పండి.

2) పక్షుల గూళ్ళను ఎక్కడెక్కడ చూశారు?

3) కొంగను చూశావా? అది ఏ రంగులో ఏ ఆకారంలో ఉంటుంది?

4) కొంగలు ఎక్కడెక్కడ కనబడతాయి?

- **అర్థాలు తెలుసుకుంటా. సొంత వాక్యాల్లో రాస్తా.**

బువ్వ = అన్నం : ..........................................................................................

జోల = నిద్ర పుచ్చేటందుకు పాడే పాట : ..................................................................

ముసురు = ఎడతెగని వాన : ...............................................................................

ఎదిగి = పెరిగి : ..............................................................................................

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) కొంగా తల్లీ గూడు ఎక్కడ కట్టుకుంది ?అందులో ఏం పెట్టింది ?

2) గుడ్డు పొదిగి కొంగా తల్లీ ఏం చేసింది?

3) కొంగా పాప కొరకు కొంగా తల్లీ ఎక్కడికి వెళ్ళింది?ఏమి తెచ్చింది?

- **"కొంగ తల్లీ" గేయం చదివి భావాన్ని ఆరు నుండి ఎనిమిది వాక్యాల్లో రాస్తా .**

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................



- **కొంగా తల్లి కొంగ పాపను ఎలా పెంచిందో పట్టికలోని అంశాలను కలుపుతూ రాస్తా.**

| | | | |
|---|---|---|---|
| కొంగా తల్లీ | కొంగా పాపను<br>కొంగ పాపకు | ప్రేమతో<br>ఆకలైతే బువ్వా<br>నిద్ర వస్తే జోలా | పెంచింది.<br>పెట్టింది.<br>పాడింది. |

1) ..........................................................................................................

2) ..........................................................................................................

3) ..........................................................................................................

- **గేయాన్ని పూరిస్తా.**

కొంగా ...................................... వెళ్ళి

........................................... తెచ్చింది

........................................... ఆకలైతే

........................................... పెట్టింది



- **గేయంలోని ప్రాసపదాలను పట్టికగా రాయండి.**

- **కింది పర్యాయపదాలను గమనించండి. వాక్యాన్ని రాయండి.**

1) ఆత్రుత = ఆరాటం, ఆదుర్దా, ఆత్రం, తొందర, ఆసక్తి

2) సామర్థ్యం = దక్షత, యోగ్యత, శక్తి, నైపుణ్యం, పనితనం

3) ధన్యవాదాలు = కృతజ్ఞతలు, వందనాలు, అభినందనలు



- **కింది పరిచ్ఛేదాన్ని చదివి, ద్విత్వ, సంయుక్తాక్షరాలను గుర్తించండి. అనులేఖనం (చూచిరాత) చేయండి.**

దినచర్య రాయడం ఒక మంచి అలవాటు, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. రచనా సామర్థ్యం పెరుగుతుంది. మన ఆలోచనలను, హావభావాలను వ్యక్తపరచవచ్చు. మనం చేసే మంచి చెడుపనులను తెలుసుకోవచ్చు. మనం రాసుకున్న విషయాలను భవిష్యత్తులో చదువుకొని మనల్ని మనం సరిచేసుకోవచ్చు.

- **సృజనాత్మకత :**

తల్లి కొంగ తన పిల్ల కొంగను ఎలా పెంచింది, ఏమేమి నేర్పింది సారాంశాన్ని మీ సొంతభాషలో తరగతిలోని తోటి విద్యార్థులకు చెప్పండి.

పిల్ల కొంగ పెరిగి పెద్దదైన తర్వాత తల్లి కొంగను ఏ విధంగా చూచుకొంది? దీని వల్ల ఏమి తెలుసుకున్నారు? సొంత మాటలలో చెప్పండి-రాయండి.




| |
|---|
| <u>నీవు</u> ఇక్కడికి రా! |
| <u>మీరు</u> ఇక్కడికి రావలసినది. |
| <u>నేను</u> వస్తున్నాను. |
| <u>మేము</u> వస్తున్నాము. |
| <u>వాడు</u> వస్తున్నాడు. |
| <u>వారు</u> వస్తున్నారు. |

**ఉపాధ్యాయుడు:** నల్లబల్ల మీద వ్రాసిన వాక్యాలను చదవండి. వాక్యములలో **'నీవు, మీరు'** అనునవి ఎవరిని బోధిస్తున్నవి?

**రాజా** : ఎదుటి వారిని బోధిస్తున్నవి.

**ఉపా** : వీటిని **'మధ్యమ పురుష'** అంటారు.
**నేను, మేము** అనునవి ఎవరిని బోధిస్తున్నవి.

**డేవిడ్** : తమను బోధిస్తున్నవి.

**ఉపా** : వీటిని **'ఉత్తమ పురుష'** అంటారు. ఇక **'వాడు, వారు'** అనునవి ఎవరిని బోధిస్తున్నవి?

**నగ్మా** : ఇతరులను తెలియజేస్తున్నవి. సార్.

**ఉపా** : వీటిని **'ప్రథమ పురుష'** అంటారు. రోజా! ఇప్పుడు పురుషల గురించి నల్లబల్ల మీద రాయి.

**రోజా** :

| పురుషలు | ఏకవచనము | బహువచనము |
|---|---|---|
| ప్రథమ పురుష | వాడు | వారు |
| మధ్యమ పురుష | నీవు | మీరు |
| ఉత్తమ పురుష | నేను | మేము |

**ఉపా** : బాగా అర్థమయింది కదూ! ఇప్పుడు కింది వాక్యాలలో గీతగీసిన పదాలు ఏ పురుషకు చెందినవో రాయండి.

1) <u>నీవు</u> పాఠశాలకు వెళ్ళావా?

2) <u>మేము</u> చంద్రపూర్ వెళ్ళుచున్నాము.

3) <u>వాడు</u> ఏం చేస్తున్నాడు?

# 10 జగదీశ్ చంద్రబోస్



దెబ్బ తగిలితే మనం నొప్పితో బాధపడతాం. ఏడుస్తాం కూడా. జంతువులు, పక్షులు కూడా బాధపడతాయని మీకు తెలుసా! మరి చెట్లకు, మొక్కలకు దెబ్బ తగిలితే అవి బాధపడతాయా? ఔను. అవి బాధపడతాయి. ఎందుకంటే వాటికి కూడా ప్రాణం ఉన్నది. అంతేకాదు అవి మనుషులవలే నిద్రిస్తాయి, సంతోషిస్తాయి. స్పర్శ జ్ఞానాన్ని కలిగి ఉంటాయని నిరూపించిన మొట్టమొదటి విజ్ఞాన శాస్త్రవేత్త సర్ జగదీశ్ చంద్రబోస్. అతడు భారతీయుడవ్వటం మనందరికీ గర్వకారణం.

జగదీశ్ చిన్నప్పటినుండి చూచిన ప్రతి విషయాన్ని గురించి తండ్రిని అనేక ప్రశ్నలడిగేవాడు. తండ్రి కూడా విసుక్కోకుండా వాటన్నిటికీ సమాధానాలు చెప్పేవారు. అతనిలో జిజ్ఞాసను అభివృద్ధి పరచేవారు. జగదీశ్‌కు పాఠశాలలో రైతుల పిల్లలతో స్నేహం ఏర్పడింది. వారి ద్వారా చెట్లను గూర్చిన వివిధ విషయాలు వినేవాడు. అందుచేత అతనికి చెట్లపై ఎక్కువ ఆసక్తి కలిగింది.

కళాశాలలో చదువుతున్నప్పుడు అతడు ఒక వసతి గృహం లో ఉండేవాడు. దాని ప్రక్కన చిన్న

తోటను పెంచి ఆ మొక్కలపై వైజ్ఞానిక ప్రయోగాలు చేసేవాడు.

తర్వాత ఇంగ్లాండ్ లో మూడేళ్ళ పాటు అతడు వృక్షశాస్త్రాన్ని చదివాడు . వృక్షాలపై అనేక పరిశోధనలు చేశాడు. తద్వారా అతడు జంతు జీవితానికి, వృక్షాలపై జీవితానికి చాలా పోలికలు ఉన్నట్లు తెలుసుకొన్నాడు. జంతువులకు వలెనే చెట్లకు ప్రాణమున్నదని, శ్వాసిస్తాయని, రాత్రిపూట నిద్రిస్తాయని, విషబాధచే మరణిస్తాయని అతడు ప్రపంచానికి చాటి చెప్పాడు.

జగదీశ్ కనుగొన్న విషయాలను విదేశీ శాస్త్రవేత్తలు నమ్మకపోగా ఎగతాళి చేశారు. అయినా అతడు నిరాశ చెందలేదు. తాను కనిపెట్టిన క్రొత్త విషయాలను నిరూపించటానికి కావలసిన యంత్ర పరికరాలను తానే స్వయంగా తయారు చేసుకున్నాడు. ఇంగ్లాండులో జరిగిన విజ్ఞాన శాస్త్రజ్ఞుల మహాసభలో తాను కనుగొన్న విషయాలను యంత్ర పరికరాల ద్వారా నిరూపించాడు. శాస్త్రజ్ఞులు ఆశ్చర్యపడి జగదీశ్ సిద్ధాంతాలన్ని నిజమని ఒప్పుకొని అతనిని ఎంతగానో పొగిడారు. అతని కీర్తి ప్రపంచమంతా వ్యాపించింది.

ఒకసారి ఫరీద్‌పూర్ లో ఒక ఉత్సవము చూడటానికి వెళ్ళాడు.అక్కడ ప్రజలు ఈత చెట్టును పూజించటం చూశాడు. అది ఐదు, ఆరు మీటర్ల ఎత్తు గల చెట్టు. ఉదయం కొంచెం పైకి లేచేది. సాయంకాలం మరలా కొంచెం క్రిందికి వంగేది. ఇతర చెట్లలో కనిపించని ఈ కదలిక ఈ చెట్టులో ఉంది.అందుచేత ప్రజలు ఆ చెట్టును దేవుడని నమ్మి దానికి మ్రొక్కులు చెల్లిస్తున్నారు. అప్పుడు జగదీశ్ చంద్రబోస్ వారిని ఒప్పించి తాను తయారుచేసిన పరికరాలను ఆ చెట్టుకు తగిలించాడు. కొన్ని రోజులు పరిశీలించాడు. తర్వాత ఆ చెట్టు కదలిక వంటి కదలిక అన్ని చెట్లలోను ఉంటుందని నిరూపించాడు. ప్రజలలోని మూఢనమ్మకాన్ని పోగొట్టాడు.

ఆ కాలంలో మన దేశంలో ప్రయోగశాలలు చాలా తక్కువగా ఉండేవి. కాబట్టి అతడు కోల్‌కతా (గతంలో కలకత్తా) నగరంలో ఒక ప్రయోగశాలను నిర్మించాడు. తన ఆస్తినంతా ఆ ప్రయోగశాలకు వినియోగించాడు. ఆ ప్రయోగశాల 'బోస్ పరిశోధనా కేంద్రం'గా ప్రసిద్ధి చెందింది. జీవితాంతం అతడు పరిశోధనలను కొనసాగించాడు. జగదీశ్ చంద్రబోస్ గొప్ప శాస్త్రవేత్తయేకాదు. గొప్ప దేశభక్తుడుకూడా.

# ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1) మనలాగే జంతువులు సంతోషంగా ఉండడం దెబ్బ తగిలితే బాధపడడం చూశావా?

2) నీకు ఏదైనా తెలియని విషయం గురించి ఎవరిని అడిగి తెలుసుకుంటావు?

3) మొక్కలకు ఒకటి రెండు రోజులు నీరు పోయకుంటే ఎలా ఉంటాయో గమనించావా?

4) నీవు ఏదైనా ప్రయోగశాలను చూశావా?




- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) సర్ జగదీశ్ చంద్రబోస్ ఎవరు?

2) జగదీశ్ చంద్రబోస్ ఏమని నిరూపించారు?

3) జగదీశ్ చంద్రబోస్‌కు చెట్లపై ఎందుకు ఆసక్తి కలిగింది?

4) బోస్ పరిశోధనా కేంద్రం గురించి రాయండి.

5) సర్ జగదీశ్ చంద్రబోస్ ప్రజలలోని మూఢనమ్మకాన్ని ఎలా పోగొట్టారు?

- **ఖాళీలను ఇచ్చిన సరైన పదాలతో పూరిస్తా.**

(ఈత చెట్లను, గర్వకారణం, వృక్ష శాస్త్రాన్ని, ఎగతాళి.)

1) సర్ జగదీశ్ చంద్రబోస్ భారతీయుడవ్వడం మనందరికీ...................

2) జగదీశ్ చంద్రబోస్ ఇంగ్లాండులో మూడేళ్లపాటు .............. చదివాడు.

3) ప్రజలు ................. పూజించడం చూశాడు.

4) జగదీశ్ కనుగొన్న విషయాలను విదేశీ శాస్త్రవేత్తలు నమ్మకపోగా ..................చేశారు.

- **కింది వాక్యాలలో అడిగిన వాక్యాంగాలు గుర్తించండి.**

1) జగదీశ్ చంద్రబోస్‌కు చెట్లపై ఎక్కువ ఆసక్తి కలిగింది. (కర్త)

2) బోస్ తన ఆస్తినంతా ఆ ప్రయోగశాలకు వినియోగించారు. (క్రియ)

3) బోస్ ఈత చెట్టును పూజించడం చూశాడు. (కర్మ)



- **వాక్యారకాలు గుర్తించి రాయండి.**

1) మొక్కలకు దెబ్బ తగిలితే అవి బాధపడతాయా?

2) అతనిలో జిజ్ఞాసను తండ్రి అభివృద్ధి పరచేవారు.

3) జగదీశ్ కనుగొన్న విషయాలను విదేశీ శాస్త్రవేత్తలు నమ్మలేదు.

4) జంతువులు, పక్షులు కూడా బాధ పడతాయని మీకు తెలుసా?

- **ఈ పాఠములోని 6వ పేరాను చదివి, ద్విత్వ, సంయుక్తాక్షరములను గుర్తించి రాయండి.**

ఉదా: చెట్టు – ట్టు = ద్విత్వాక్షరము

ఉత్సవము – త్స = సంయుక్తాక్షరము

| | |
|---|---|
| ద్విత్వాక్షరములు | |
| సంయుక్తాక్షరములు | |

**ప్రాజెక్టుపని-పరిశీలన:**

మీ ఇంట్లోని రెండు మొక్కలను ఒకదానిని ఎండలోను, మరొకదానిని ఇంట్లోను పెట్టి వాటిని రోజు చూసి మార్పులను గమనించి నీ సొంతమాటలలో రాయండి.



- **చర్చించండి:**

అంతర్జాలం సహాయంతో కలకత్తాలోని బోస్ పరిశోధన కేంద్రం గురించిన విశేషాలను తెలుసుకోండి. చిత్రాలను సేకరించి ఆల్బమ్‌లో అతికించండి.

**విద్యార్థులకు సూచన :** తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహాయంతో 'ఇ-లైబ్రరీ'ని ఉపయోగించండి.

# 11 చీమలండి చీమలు

- అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.



చీమలండి చీమలు - చిట్టి చిన్ని చీమలు
బద్ధకమంటే తెలియని- శ్రమజీవులు చీమలు
కలిసిమెలిసి బతికేటి - భలే సంఘజీవులు
కష్టమైన పనులను - ఇష్టంగా చేసే చీమలు



తమకంటే పదిరెట్లు - మోయగల శ్రామికులు
క్రమశిక్షణతో మెలిగే - బుద్ధిమతుల జీవులు
పొదుపు విలువ తెలిసినట్టి - మహాజ్ఞానశీలురు
ఆహారమెచట ఉందో - పసిగట్ట గల నేర్పరులు



నలుపు ఎరుపు రంగులలో - మెరిసిపోయే చీమలు
బారులు బారులుగా తీరి - పయనించే బాటసారులు
కలిసిమెలసి జీవించే- స్నేహమయులు చీమలు
మనుషులకు నీతినేర్పె - మహా మహా గురువులు.

# ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1) మీరు చీమల్ని చూశారా? ఏ రంగులో ఉంటాయి?
2) నిన్ను ఎప్పుడైనా చీమకుట్టిందా? అది ఏ రంగులో ఉంది?
3) చీమలు వాటి ఆహారాన్ని తీసుకెళ్లడం చూశారా?
4) మీ ఇంట్లో తీపి పదార్థం పడినచోట చీమలు చేరడం చూశారా? అవి అక్కడికి ఎలా చేరి ఉంటాయి?

- **పదాలకు అర్థాలు తెలుసుకుంటా:**

బద్ధకము= సోమరితనము; శ్రమజీవులు= కష్టజీవులు; సంఘజీవులు = కలిసికట్టుగా సంఘంలోని నియమాలకు కట్టబడి బతికేవారు జీవించువారు; పసిగట్టుట = వాసన వల్ల తెలుసుకొనుట; శ్రామికులు = కష్టం చేసి జీవించేవారు ; బారులు = వరుసలు.

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) చీమలను చూసి మనము ఏమి నేర్చుకోవాలి?
2) చీమలను ఎవరెవరితో పోల్చారు?



- **గేయంలోని ప్రతి చరణం యొక్క సారాంశం చెప్పండి.**
**3 నుండి 4 వాక్యాలు రాయండి .**

**ఉదా: చీమలండి చీమలు -చిట్టి చిట్టి చీమలు**
**బద్ధకమంటే తెలియని - శ్రమ జీవులు చీమలు .**

చీమలు సోమరితనం అంటే తెలియని, నిరంతరం శ్రమించే జీవులు

1) **తమకంటే పదిరెట్లు - మోయగల శ్రామికులు**
**క్రమశిక్షణతో మెలిగే - బుద్ధిమతుల జీవులు**

..............................................................................................

2) **కలిసిమెలసి జీవించే- స్నేహమయులు చీమలు**
**మనుషులకు నీతినేర్పే - మహా మహా గురువులు.**

..............................................................................................

● కింది ప్రశ్నలకు సరియైన జవాబును గుర్తించి రాయండి.

1. ఆహారం ఎచట ఉందో పసిగట్ట గల .........................

| | |
|---|---|
| అ ) సోమరులు | ఆ) బుద్ధిహీనులు |
| ఇ) గర్విష్టులు | ఈ) నేర్పరులు |

2) మనుషులకు నీతి నేర్పే మహా మహా .........................

| | |
|---|---|
| అ) గొడుగులు | ఆ) గురువులు |
| ఇ) నేర్పరులు | ఈ) శ్రమజీవులు |

● కింది గేయచరణాలను సరియైన క్రమంలో రాయండి.

1) కష్టమైన పనులను – ఇష్టంగా చేసే చీమలు.

2) చీమలండి చీమలు – చిట్టి చిన్ని చీమలు

3) బద్ధకమంటే తెలియని – శ్రమ జీవులు చీమలు.

4) కలిసిమెలిసి బతికేటి – భలే సంఘజీవులు.

● గీతగీసిన పదాలు ఏ పురుషలో గుర్తించి రాయండి.

1) <u>నీవు</u> చీమను చూశావా? 2) <u>వాడు</u> ఆడుకుంటున్నాడు.

3) <u>నేను</u> బిర్లా మందిర్‌కి వెళ్ళాను.

● నామవాచకాలు, సర్వనామాలు, క్రియలను వేరుచేసి కింది పట్టికలో రాయండి.

రాముడు | ముంబయి | నడచుట | ఆమె | చీమ

వారు | పాడుతా | అతడు | లక్ష్మి | చదువుతా

| నామవాచకము | సర్వనామము | క్రియ |
|---|---|---|
| | | |
| | | |
| | | |

**● సృజనాత్మకత :** గేయంలో చీమలను ఎవరితో పోల్చారు.చెప్పండి, కింది గడినుడిలో గుర్తించి రాయండి.




| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| చీ | గు | మ | లు | మి | కు | నే |
| మ | రు | గు | రు | శ్ర | లు | ర్భ |
| హా | వు | ఘ | వు | మ | శీ | రు |
| జ్ఞా | లు | సం | ఘ | జీ | వు | లు |
| న | లు | మ | తు | వు | శ్రా | చీ |
| శీ | శ్రా | మి | కు | లు | రె | మ |
| లు | సం | బా | ట | సా | రు | లు |
| రు | బు | ద్ధి | మ | తు | లు | ఘ |

● పాఠంననుసరించి సందర్భము, కథాంశము, పాత్రల గురించి అభిప్రాయం తెల్పండి. చీమలగురించి సంభాషణ రాయండి.

**తండ్రి :** గణేష్! చీమలు ఎలా వెళ్తున్నాయో చూశావా?

**గణేష్ :** అదే చూస్తున్నాను నాన్నా! చీమలన్నీ వరుసగా వెళ్తున్నాయి.. అవి ఏమిటో తీసుకెళ్తున్నాయో ......

● చిత్రాలు చూసి కథ చెప్పండి.రాయండి.







నీతి : ..........................

..........................

..........................

..........................

..........................

# రహదారి నియమాలు

- అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.

ప్రమాదాలు జరుగకుండగా
ప్రయాణాలు సాగాలంటే
రహదారి నియమాలన్నీ
తప్పకుండా పాటించాలి.

కూడలి వద్ద సూచికలు
అనుసరించి సాగాలి
అక్కడక్కడ చిన్ని గుర్తుల
అర్థం తెలిసీ మసలాలి.

ఎర్రని లైటు పడగానే
సర్రున బండిని ఆపాలి
పసుపు రంగు పడగానే
సంసిద్ధంగా ఉండాలి
పచ్చరంగు పడగానే
పరుగులు తీస్తూ సాగాలి.

పశువులు పిల్లలు వృద్ధులు
రోడ్డు దాటుతూ కనపడితే
ఆగాలీ గమనించాలీ
ఆపై ముందుకు సాగాలీ.







**విద్యార్థి సూచన :** ● మీ పాఠశాల పరిసరాలలో జరిగిన ఏదేని సంఘటన గురించి మీ తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో చర్చించండి. ● రహదారి నియమాల నినాదాలు తయారు చేయండి.

# 12 బాలలదినోత్సవం

(ప్రార్థన హాల్లో పాఠశాల విద్యార్థులందరూ కూర్చున్నారు. ప్రధానోపాధ్యాయులు వేదిక మీదకు వచ్చారు.)

బాల బాలికలారా! మీ అందరికీ "బాలల దినోత్సవ శుభాకాంక్షలు". మన స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ .వారి జన్మదినమును మనం "బాలలదినోత్సవం"గా జరుపుకుంటున్నాము. నెహ్రూ గారు 1889వ సంవత్సరము నవంబరు 14వ తేదీన అలహాబాద్‌లో జన్మించారు. ఆయన తండ్రి మోతీలాల్ నెహ్రూ. తల్లి స్వరూపరాణి. నెహ్రూ గారి భార్య పేరు కమలాదేవి. వారి ఏకైక పుత్రిక ఇందిరా ప్రియదర్శిని. నెహ్రూ గారికి పిల్లలు అంటే చాలా ప్రేమ. ఆయన ఏ ప్రాంతానికి వెళ్ళినా అక్కడి పిల్లలతో కలసి ఆడి పాడి ముచ్చటించేవారట! పిల్లలంతా ఆయనను "చాచా నెహ్రూ" అని పిలిచేవారు. మీకు తెలుసా! నేటి బాలలే రేపటి పౌరులని, నవభారత నిర్మాతలని ఆయన భావించేవారు. ఆయనకు ఎర్ర గులాబీ అంటే ఇష్టం. అందుకే ఆయన గారి కోటుకు ఎప్పుడూ ఎర్ర గులాబీ పెట్టుకునేవారు.



నెహ్రూ గారు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. వారిది దేశభక్తి గల కుటుంబం. దేశ విదేశాలలో శాంతిని నెలకొల్పుటకు పాటుపడ్డారు. అందుకే ఆయన "శాంతిదూత"గా కీర్తి పొందారు.

మీరందరూ దేశభక్తిని అలవర్చుకొని మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలి. దేశాభివృద్ధికై పాటుపడాలి. జై భారత్.



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**

1) మీకు ఇష్టమైన పండుగలు ఏవి?

2) పాఠశాలలో అందరూ కలిసి జరుపుకునే దినోత్సవాలు/ పండుగలు ఏవి?

3) సార్వజనిక పండుగలు ఏవి?

- **అర్థాలు తెలుసుకుంటా.**

జన్మదినం = పుట్టినరోజు; ముచ్చటించుట = మాట్లాడుట; అలవర్చుకొని = అలవాటు చేసుకొని; నవ = కొత్త; ఏకైక = ఒకే ఒక; పుత్రిక = కుమార్తె, కూతురు; పోరాటం = యుద్ధం.

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) బాలల దినోత్సవమును ఎవరి జన్మదినంగా జరుపుకుంటారు?

2) నెహ్రూ గారు ఎప్పుడు ఎక్కడ జన్మించారు?

3) నెహ్రూగారు 'శాంతిదూత' అని పిలువబడుటకు కారణమేమి?

- **తప్పు, ఒప్పులను రాయండి.**

1) నెహ్రూ గారికి నల్లగులాబీ అంటే ఇష్టం.

2) ప్రధానోపాధ్యాయుడు వేదిక మీదకు వచ్చారు.

- **కింది పదాలకు కుండలీకరణంలోని పదాలనుండి సరియైన వ్యతిరేక పదం ఎన్నుకొని రాస్తా.**

(అశాంతి, గెలుపు, అయిష్టం, అపకీర్తి)

| ఓటమి | కీర్తి | శాంతి | ఇష్టం |
|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ |
| | | | |





- **సరైన విరామచిహ్నాలు పెట్టండి.**

పాఠంలోని మొదటి పరిచ్ఛేదం 'బాల బాలికలారా నుండి ....... వారి ఏకైక పుత్రిక ఇందిరా ప్రియదర్శిని, వరకు తగిన విరామ చిహ్నాలతో అనులేఖనం చేయండి.

- క్రింది వాక్యాలలోని అక్షర గుణింతాల తప్పులను సవరించి రాయండి.

1) మి అందరికి బలల దినోతవ శుభకాంక్షలు.

2) నెటి బాలలె రేపట పౌరులు.

3) గెలిచిన వారికి బహమతులు ఇవ్వబడను.

- కింది వాక్యాలలో వాక్యాంగాలు గుర్తించండి.

1) నెహ్రూగారికి ఎర్ర గులాబి అంటే ఇష్టం.

2) నెహ్రూగారు శాంతిదూతగా కీర్తి పొందారు.

- సృజనాత్మకత:

క్రింది ప్రశ్నలకు జవాబులను గడినుడిలో వెదకి గుర్తిస్తా-రాస్తా.

1) పిల్లలంతా నెహ్రూ గారిని ఇలా పిలిచేవారు. ...........

2) మన దేశం పేరు. ...........................................

3) జన్మదినం అంటే..... ....................................

4) నెహ్రూ గారి తల్లి పేరు. .................................

5) నెహ్రూ గారి తండ్రి పేరు. ...............................

6) నెహ్రూ గారి కుమార్తె పేరు. ............................

7) మనం తల్లిదండ్రులను ఇలా పిలుస్తాము. ............

8) నెహ్రూ జన్మదినాన్ని ఇలా జరుపుకుంటారు. ........

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఇం | బా | ల | క | ఉ | ప్రహ్లు | హ | శం |
| ది | ల | ర | రి | నె | శ | దే | మో |
| రా | ల | ది | చా | ర | త | వ | తీ |
| ప్రి | ది | చా | లా | ర | యు | ల | లా |
| యు | నో | మ | భా | త | స | వా | ల్ |
| ద | త్స | స్వ | రూ | ప | రా | ణి | నె |
| ర్శి | వం | అ | మ్మ | నా | న్న | బి | ప్రహ్లూ |
| ని | పు | ట్టి | న | రో | జు | ప | ర |

- బాలలదినోత్సవం సందర్భంగా మీ పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక తయారు చేయండి.



- ఆహ్వాన పత్రికలోని పదాలకు అర్థాలు తెలుసుకుంటా.

ముఖ్య అతిథి = ప్రధాన బంధువు; ఆహ్వానం పిలుపు; ఆహ్వానితులు = పిలువబడిన వారు.

- 'బాలలదినోత్సవం' సందర్భంగా ఏర్పాటు చేసిన పిల్లల ప్రశ్నమంజూష కార్యక్రమానికి ఆహ్వానిస్తూ నగర మేయర్ గారికి ఆహ్వాన పత్రిక తయారు చేయండి.

- చదవండి. తెలుసుకోండి. శీర్షిక రాయండి.

ప్రకృతి పట్ల, జంతువుల పట్ల నెహ్రూ గారికి ఉన్న ప్రేమ, పిల్లలపై ఉన్న అభిమానం ఎనలేనిది. ఒకసారి ఒక జాతీయ ఉద్యానవనాన్ని సందర్శించినప్పుడు ప్రజలు మొక్కలకు హాని కలిగించి, ఆ ప్రాంతంలో చెత్తను వేస్తున్న తీరును చూసి ఆయన చాలా బాధపడ్డారు. ప్రకృతిని గౌరవించడం భవిష్యత్తు తరాల కోసం దానిని సంరక్షించడం మరియు మొక్కల ప్రాముఖ్యతను ఆయన అందరికీ గుర్తు చేశారు. జంతువులు కూడా సమతుల్య వాతావరణానికి ఎలా దోహదపడతాయో చెప్పి వాటిని రక్షించాలని ఆయన ప్రజలను కోరారు.

పై పరిచ్ఛేదాన్ని చదివి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) నెహ్రూ గారు వేటిని అభిమానిస్తారు.

2) నెహ్రూ గారు ఎందుకు బాధ పడ్డారు ?

3) నెహ్రూ గారు వేటిని రక్షించాలని ప్రజలను కోరారు?

ప్రాజెక్టు పని:

- భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనిన జాతీయ నాయకుల చిత్రాలు సేకరిస్తా.
- ఆల్బమ్‌లో అతికిస్తా. పేర్లు రాస్తా. వారి గురించి నాలుగు/ఐదు వాక్యాలు రాస్తా.

# 13 గాలిపటం కథ

- అభినయంతో రాగయుక్తంగా పాడుదాం.



**రాము**

రంగురంగుల గాలిపటం
రయ్యిన ఎగిరే గాలిపటం
'అయ్యయ్యో' నా గాలిపటం
అక్కయ్యో చిక్కెను చెట్టు కొమ్మకే
రమ్మని నేనూ లాగుతు ఉంటే
కొమ్మల నక్కి రానంటూంది.

**అక్క**

అల్లరి వాడవు నీ జతవద్దని
అలిగీ కొమ్మల దాగినదేమో?

**రాము**

బిళ్ళలు మిఠాయి లిస్తానంటే
వస్తుందా, దిగి వస్తుందా?

**అక్క**

బిళ్ళలు మిఠాయిలిస్తే రాదు
అల్లరి పిల్లల జతమానాలి!

రాము

చక్కెర, పాలూ ఇస్తానంటే
వస్తుందా దిగి వస్తుందా?



అక్క

చక్కెర, పాలూ ఇస్తే చాలదు,
చక్కగ బడికి వెళ్ళాలి!

రాము

చదువులు మాని ఆడను, ఆడను
చక్కగ బడికి వెళతాను !

అక్క

అయితే అదిగో గాలిపటం
అల్లన మెల్లన దిగి వస్తూంది.
గాలిపాటుతో కొమ్మను వదలి
'గబగబ' కిందికి వస్తూంది!

ఇద్దరు

స్వాగతమమ్మా! స్వాగతం!
రంగురంగులా గాలిపటం!

# ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1) నీవు ఏ ఏ ఆటలు ఆడతావు?
2) గాలిపటం ఎగురవేయడం నీకు వస్తుందా?
3) గాలిపటానికి కట్టే దారంను ఏమంటారు?
4) ఏ పండుగ సమయంలో గాలిపటాలను ఎగురవేస్తారు?



- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) ఎవరి గాలిపటం కొమ్మల నక్కి రానంటుంది?
2) గాలిపటం ఎందుకు అలిగి కొమ్మల నడుమ దాగింది?
3) గాలిపటం రాము ఏం చెప్తే కిందికి దిగి వచ్చింది?
4) స్వాగతమమ్మా! స్వాగతం! అని ఎవరిని స్వాగతిస్తున్నారు?

- **అక్క-రాముల సంవాదమును జట్లుగా అభినయంతో ప్రదర్శించండి.**

- **గాలి పటాల పండుగను గురించి మీ ఆలోచనలను సవిస్తారంగా చెప్పండి.**

- **కుండలీకరణలలో ఇచ్చిన ప్రాస పదాలను ఉపయోగించి తిరిగి రాయండి.**

**(పాట, గిలక, గంట, కంప, పరక, కొక్కెర)**

ఉదా: గుడి గంట – వరి పంట
1) పండ్ల గంప – ముళ్ళ ..................
2) అమ్మ మాట – అక్క ..................
3) టక్కరి ................ – చక్కని ముక్కెర
4) పాప ................ – తాత పిలక
5) సబ్బు మరక – గడ్డి ............

- **గేయంలోని ద్విత్వాక్షర పదాలు ఏరి రాయండి.**

- **గీత గీసిన పదాలకు సమానార్థక పదాలు కింద బ్రాకెట్లో ఇవ్వబడినవి. వాటికి సరియైన పదాలతో తిరిగి రాయండి.**

**(నిదానంగా, సమూహం, వేగంగా)**

1) రయ్యున ఎగిరే గాలిపటం.....................................
2. అల్లన మెల్లన దిగి వస్తుంది.....................................
3. అల్లరి మూకతో ఆడను ఆడను................................

- **గేయములో వచ్చిన ఏకవచన, బహువచన పదాలు, నామవాచకములు, సర్వనామాలు కింది పట్టికలో రాయండి.**

| ఏకవచనము | బహువచనము | నామవాచకము | సర్వనామము |
|---|---|---|---|
| | | | |

# గాలిపటం చేద్దామా!

**కావలసిన సామగ్రి :** 1) చతురస్రాకారపు పలుచని కాగితం. 2) సన్నటి రెండు పుల్లలు 3) దారం

**తయారు చేయు విధానం :**



1) చతురస్రాకారపు కాగితం తీసుకోండి.



2) దానికి చిత్రంలో చూపిన విధంగా రెండు సన్నటి పుల్లలను అతికించండి.



3) చిత్రంలో చూపిన విధంగా పైభాగంలోను, క్రింది భాగంలోను రంధ్రాలు చేసి దారం కట్టండి.



4) మధ్యలో సూత్రంలాగా కట్టిన దారానికి పొడవాటి దారం కట్టండి.
క్రింద పొడవాటి తోకను అతికించండి.
గాలిపటం తయారైంది.
రండి సరదా సరదాగా ఎగురవేద్దాం.

**ఉపాధ్యాయ సూచన:** తరగతిలో గాలిపటం తయారు చేయునప్పుడు విద్యార్థులు తగిన విధంగా పదాలను, వాక్యాలను ఉపయోగిస్తున్నారా గమనించండి.

# వార్తా పత్రిక చదువుదాం




## 10 ఏళ్ళ బాలుడు ప్రారంభించిన మా ఇంటి గ్రంథాలయం

తేదీ: 3 ఆగస్టు 2026.

స్థలం: రాజమండ్రి

రాజమండ్రిలో 10 ఏళ్ళ సి. లక్ష్మణ్ అనే బాలుడు తన ఇంటి ముందే చిన్న గ్రంథాలయం ప్రారంభించాడు.

వీరేశలింగం ప్రభుత్వ తెలుగు పాఠశాలలో ఐదవ తరగతి చదివే సి. లక్ష్మణ్ కు పుస్తకాలు చదవటం అంటే చాలా ఇష్టం. అందుకే అందరు అతని పుట్టినరోజుకి పుస్తకాలను బహుమతిగా ఇస్తుంటారు. అలా వచ్చిన పుస్తకాలు తను స్వంతంగా అమ్మ నాన్నలనడిగి కొనుక్కున్న పుస్తకాలు అతని దగ్గర చాలా జమ అయ్యాయి. వాటిని ఇంటి ముందు వసారాలో చిన్న గ్రంథాలయంలాగా అమర్చాడు. ఇతర పిల్లలకు చదవడానికి ఇస్తున్నాడు. ప్రతి సాయంత్రం స్కూల్ తర్వాత, సెలవు రోజులలో పిల్లలు అక్కడికి వెళ్ళి కథలు, విజ్ఞాన పుస్తకాలు చదువుతున్నారు. ఇంత చిన్న వయస్సులో అంతటి ఆలోచన చేసిన లక్ష్మణ్ ను అందరు అభినందిస్తున్నారు.

- మీరు ఏ యే వార్తాపత్రికలను చూశారు. వాటి పేర్లు చెప్పండి.
- పై వార్తా పత్రిక కత్తిరింపు లోని ఛాయాచిత్రం చూడండి. అది దేనిని తెలుపుతుంది?
- పై వార్తను బిగ్గరగా చదవండి. వార్త దేని గురించి ఉంది?
- పరిచ్ఛేదం యొక్క సారాంశాన్నితోటి విద్యార్థులతో చర్చించండి.

**విద్యార్థులకు సూచన:** తోటి విద్యార్థులకు విన్న, చదివిన వార్తల గురించి వాడుక భాషలో చెప్పండి.

# 14 నీటి కోసం

శాంతి, కాంతి ఇద్దరు స్నేహితులు. వాళ్ళిద్దరూ వేసవి సెలవుల తర్వాత మొదటి రోజు బడికి బయలుదేరారు. వెళ్లే దారిలో ఓ కుళాయి ఉంది. ఆ వీధిలో వారంతా ఆ కుళాయి నీళ్ళు పట్టుకుంటారు. ఓ రోజు బడికి వెళుతున్న సమయంలో కుళాయి నీరు వృధాగా పోవడం చూశారు. శాంతి గబగబా కుళాయిని కట్టేయడానికి వెళ్తుంటే మనకెందుకు పోనీయ్! అంది కాంతి. "ఒకరోజు నీళ్ళు రాకపోతే ఎంత ఇబ్బంది పడతామో తెలుసు కదా! ఇన్ని నీళ్ళు వృధాగా పోతున్నాయి. వాటిని ఆపుదాం రా! అంది. నేను రాను బడికి ఆలస్యం అయిపోతుంది.పోతె పోనీయ్" అని ఆగకుండా వెళ్ళిపోయింది కాంతి.



శాంతి ఒక్కతే వెళ్ళి కుళాయి చూసేసరికి నీటిని ఆపడానికి పెట్టే బిరడ విరిగిపోయి ఉంది. శాంతికి ఏం చేయాలో తోచలేదు. కాస్త ఆలోచించి వెంటనే తన వద్దనున్న రుమాలును అక్కడే ఉన్న ఓ చిన్న కర్రపుల్లని విరిచి దానికి చుట్టూ తిప్పి అతి కష్టం మీద కుళాయిలో దూర్చి నీళ్ళను ఆపేసింది. బట్టలు తడిచిపోయాయి. ఇంటికి వెళితే ఆలస్యం అవుతుందని అలాగే బడికి వెళ్ళింది. తడిచిన బట్టలతో వెళ్ళిన శాంతిని చూసి ఎందుకింత ఆలస్యంగా వచ్చావు? నీ బట్టలు ఎందుకలా తడిచాయి? అని టీచర్ అడిగింది.

వెంటనే కాంతి లేచి టీచర్! టీచర్! వద్దన్న వినకుండా కుళాయి నీళ్ళు పోతున్నాయని కట్టేయడానికి వెళ్ళింది అంది. పిల్లలంతా టీచర్ ఏమంటారో అని చూడసాగారు.

టీచర్ శాంతిని దగ్గరకు తీసుకొని "వెరీ గుడ్ శాంతి! చాలా మంచి పని చేశావు!" అంటూ మెచ్చుకుంది. నీటి కరువు, జలకాలుష్యం, ఇంకిపోయిన భూగర్భ జలాలు, రేపటి భవిష్యత్తు గురించి చాలా విషయాలు వివరించింది. నీటి పొదుపు ఎంత ముఖ్యమో వివరించింది.



ఆకాశం నుండి రాలే ప్రతి నీటి చుక్కను ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తవ్వి జాగ్రత్త పరచాలని నీటి వనరులైన బావులు, చెరువులు, నదులను కాపాడుకోవాలని చెప్పింది. ఆ మాటలను పిల్లలందరూ బుద్ధిగా విన్నారు. శాంతి చేసిన మంచిపనికి చప్పట్లతో అభినందనలు తెలిపారు. తాము కూడా ఇకనుంచి నీళ్ళను వృధా చేయమని ప్రతిజ్ఞ చేశారు.



## ఇవి చేద్దాం



- **మాట్లాడుకుందాం**



1) నీరు ఎక్కడెక్కడ లభిస్తుంది?
2) మీ పాఠశాలలో ఎవరైనా కుళాయి సరిగా కట్టేయకపోతే నీవేం చేస్తావు? వాళ్ళకు ఏం సందేశం ఇస్తావు?
3) వేసవి సెలవుల తర్వాత మీ పాఠశాలలో మొదటి రోజు ఏ విధంగా గడిపారు?
4) నీటిని ఏ విధంగా పొదుపు చేయగలము?
5) నీవు చేసిన ఏదైనా మంచి పనికి అభినందనలు పొందావా?

- **అర్థాలు తెలుసుకుందాము.**

వృధా = వ్యర్థము; బిరడా = మూత ; ప్రతిజ్ఞ = శపథము

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి**

1) స్నేహితులు బడికి వెళుతున్న సమయంలో ఏమి చూశారు?

2) శాంతి కుళాయి నీటిని ఎలా ఆపేసింది?

3) టీచర్ నీటి పొదుపు గురించి ఏమని వివరించారు?

4) ప్రతి నీటి చుక్కను ఎలా జాగ్రత్త పరచాలని టీచర్ చెప్పారు?

5) నీటి వనరులు



- **ఎవరు ఎవరితో అన్నారు.**

1) "మనకెందుకు పోనీయ్."

2) "ఇన్ని నీళ్లు వృధాగా పోతున్నాయి."

3) " చాలా మంచి పని చేశావు"

- **పదాలను మార్చి అర్థవంతమైన వాక్యాలుగా రాద్దాం.**

1) తడిశాయి బట్టలు నీ ఎందుకలా.

2) చేశావు మంచిపని చాలా శాంతీ! వెరీ గుడ్.

3) చూశారు నీరు కుళాయి పోవడం వృధాగా.

4) విన్నారు ఆ మాటలను పిల్లలందరూ బుద్ధిగా.

- **క్రింది వాక్యాలలో గీత గీచిన పదాలకు అర్థాలు ఇవ్వబడినవి. వాటిలో సరియైన అర్థానికి పెట్టి వాక్యాన్ని మరలా రాయండి.**

**1)** కుళాయి నీరు వృధాగా పోవడం చూశారు.

| వ్యర్థంగా | నెమ్మదిగా | వేగంగా |
|---|---|---|

**2)** నీళ్ళను వృధా చేయమని ప్రతిజ్ఞ చేశారు.

| ప్రయాణము, | శపథము | భోజనం |
|---|---|---|

**3)** నీటిని ఆపడానికి పెట్టే బిరడా విరిగిపోయివుంది.

| సీసా | మూత | కర్ర |
|---|---|---|

- కింది పదాలను సొంతవాక్యాలల్లో ఉపయోగించి రాయండి.

ఆలస్యం, పొదుపు, అభినందన

- ఇచ్చిన వాక్యాలలో తప్పు, ఒప్పులు గుర్తించి రాయండి.

1) ఒక్కరోజు నీళ్ళు రాకపోతే మనకేమీ ఇబ్బంది ఉండదు. (      )

2) తడిచిన బట్టలతోనే శాంతి ఇంటికి వెళ్ళింది. (      )

3) నీళ్ళను వృధా చేస్తామని పిల్లలు ప్రతిజ్ఞ చేశారు. (      )

4) టీచర్ శాంతిని మెచ్చుకుంది. (      )





- సరియైన విరామచిహ్నాలు పెట్టి మళ్ళీ రాయండి.

1) నీటిని ఆపుదాం రా

2) ఎందుకింత ఆలస్యంగా వచ్చావు

3) బడికి వెళ్ళే దారిలో ఓ కుళాయి వుంది

4) శాంతి కాంతి ఇద్దరూ స్నేహితులు

- కింది వాక్యాలలో విశేషణాన్ని గుర్తించండి.

1) శాంతి బట్టలు పూర్తిగా తడిసిపోయాయి.

2) నీళ్ళను వృధా చేయమని ప్రతిజ్ఞ చేశారు.

## సృజనాత్మకత

- జల సంరక్షణ గురించిన నినాదాలు తయారుచేయండి. నీటి వనరులు, ఉపయోగాలు మొదలగువాటి సమాచారం సేకరించండి. చక్కని చిత్రాలు, అంశాలతో గోడపత్రిక తయారు చేయండి ప్రదర్శించండి.

## ప్రాజెక్టు పని:

నీటి కరువు వలన కలిగే నష్టాల గురించి వార్తా పత్రికలలో వచ్చే కత్తిరింపులను సేకరించండి. మీ అభిప్రాయాన్ని రాయండి.

# 15 పెద్దల మాట

- అభినయంతో రాగయుక్తంగా పాడుతాం.



చెరువులోన నిండుగాను
నీళ్లు ఉన్నవి
నీళ్లలోన మీనములు
దండిగున్నవి
దండిగున్న చేపలను
బెస్త చూచెను
ఎరను గుచ్చి
గాలమును నీట విసరెను



నీటిలోని ఎరను చూచి
చేపలొచ్చెను
ఎరను మింగ చేపలన్ని
ముందు కురికెను
అది చూసిన ముసలి చేప
కీడు ఎంచెను
ఎర వద్దకుపోవద్దని
హెచ్చరించెను



హెచ్చరికను విని చేపలు
ఆగిపోవగా
అహముతోడ చేప ఒకటి
ఎరను పట్టెను
చూశారా బాలలార
చేప బతుకును
ఎరను పట్టి
అపాయమును తెచ్చుకున్నది

అనుభవాన పెద్దవారు చెప్పినట్టిది
ఆచరిస్తే మనకెంతో మేలు కలుగును.

- **మాట్లాడుకుందాం.**

1) నీవు ఎప్పుడైనా చేపలు పట్టడం చూశావా?ఎలా పట్టారు?

2) మీ ఇంట్లో జరుపుకునే కార్యక్రమాలలో ఎవరెవరిని సలహాలు అడుగుతారు?

- **పదాల అర్థాలు తెలుసుకుంటా.**

నిండుగా = అధికంగా, ఎక్కువగా, చాలా; మీనములు = చేపలు; దండిగా = ఎక్కువగా, చాలా; బెస్త = జాలరి, చేపలను పట్టేవారు; ఎర = వానపాము; గాలం = చేపలను పట్టే ఒక సాధనం; హెచ్చరిక = జాగ్రత్తగా వుండమని చెప్పుట; అపాయం = కీడు, ప్రమాదం; అహం = గర్వము; ఆచరణ చేయడం = అమలు చేయడం; వృద్ధులు = వయస్సులో మనకంటే పెద్దవారు; అనుభవం= ప్రత్యక్ష జ్ఞానం.

- **ఆలోచించండి-చెప్పండి-రాయండి.**

1) చెరువులోన నిండుగా ఏమి ఉన్నాయి?వాటిలో దండిగా ఏమి ఉన్నాయి?

2) చెరువులో ఉన్న చేపలను చూసి బెస్తవాడు ఏమి చేసెను?

3) ముసలి చేప ఏమని హెచ్చరించెను?

4) ఎరను ఎటువంటి చేప పట్టెను?

5) ఎవరి మాటలను మనం ఆచరిస్తే మేలు కలుగుతుంది?



- **'పెద్దల మాట' గేయకథను చదివి భావాన్ని సొంత భాషలో చెప్పండి. రాయండి. (ఆరు నుండి ఎనిమిది వాక్యాలు)**

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

- **'పెద్దల మాట' గేయాన్ని చదివి పాత్రల గురించి రాయండి.**

బెస్త :.............................................................................................................

ఎరను పట్టిన చేప : .............................................................................................

ముసలి చేప :.......................................................................................................

● **గేయం ఆధారంగా సరియైన క్రమంలో వాక్యాలు అమర్చండి.**

1) హెచ్చరికను విని చేపలు ఆగిపోవగా.

2) ఎర వద్దకు పోవద్దని హెచ్చరించెను.

3) ఎరను పట్టి అపాయమును తెచ్చుకున్నది.

4) నీళ్ళలోన మీనములు దండిగున్నవి.

● **గేయాన్ని చదివి ఇచ్చిన పదాలతో అర్థవంతమైన వాక్యాన్ని చెప్పండి రాయండి.**

1) ఉన్నవి చెరువులోన నిండుగాను నీళ్ళు

2) చూచెను దండిగున్న బెస్త చేపలను.

3) అపాయమును ఎరను తెచ్చుకున్నది పట్టి .

● **కింది గేయంలోని వాక్యాలను సొంత మాటలలో రాయండి.**

ఉదా: నీళ్ళలోన మీనములు దండిగున్నవి.

నీటిలో చేపలు చాలా ఉన్నాయి.

1) ఎరను మింగ చేపలన్ని ముందు కురికెను. ..............................

2) ఎరను గుచ్చి గాలమును నీట విసరెను. ..............................

3) అహాముతోడ చేప ఒకటి ఎరను పట్టెను. ..............................

● **గేయంలోని సమాపక, అసమాపక క్రియలను కింది పట్టికలో రాయండి.**

| సమాపక క్రియలు | అసమాపక క్రియలు |
|---|---|
| | |

● **వ్యతిరేకపదాలు రాయండి.**

ఉదా: మంచి × చెడు

1) నిండుగ × .............................. 2) వచ్చెను × ..............................

3) కీడు × .............................. 4) పెద్ద × ..............................



- భాషాక్రీడల ద్వారా పద సంపదను పెంపొందించుకోండి. ఖాళీగడులలో పదాల రాయండి.

| | | |
|---|---|---|
| | పరువు | |
| ఎరువు | చెరువు | కరువు |
| | | |

| | | |
|---|---|---|
| | మర | |
| | ఎర | |
| | | |

- చెరువులో నేను చూసిన మరికొన్ని ప్రాణుల చిత్రాలను గీసి రంగులు వేస్తా. వాటి పేర్లు తెలిపి వాటిని గురించి నాలుగు వాక్యాల్లో రాస్తా.

## సృజనాత్మకత

- గేయంలోని ముఖ్య విషయం, ముగింపు మీ సొంత మాటల్లో చెప్పండి. రాయండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

**ఉపాధ్యాయ సూచన :** గేయాన్ని రాగయుక్తంగా, లయబద్ధంగా పాడించండి.

**విద్యార్థులకు సూచన :** మీకు తెలియని పదాలు నమోదు చేసుకోండి. నిఘంటువు సహాయంతో వెదికి రాసుకోండి.

# 16 కాకుల లెక్క (పిల్లల నాటిక)



## సన్నివేశం 1

**(తాత, మనవడు రమణ మాట్లాడుకుంటున్నారు.)**

**రమణ** : తాతా! తాతా! రేపు మా బడిలో **కథా సమయం కార్యక్రమం** ఉంది.

**తాత** : అంటే.. ఏం చేస్తారు?

**రమణ** : ప్రాథమిక తరగతుల పిల్లలందరు బడిలో కథా సమయం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో చెట్టు కింద కూర్చుంటారు. కథలు చెప్పడం వచ్చిన వాళ్ళంతా కథలు చెబుతారు.

**తాత** : ఓహో! బాగుందే.

**రమణ** : అవును తాతయ్యా. తరగతి బయట అలా చెట్టు కింద కూర్చుని కథలు వినటం చాలా సరదాగా ఉంటుంది. మా టీచరు నన్ను మంచి కథ నేర్చుకొని రమ్మంది.

**తాత** : అయితే నీకు **'కాకుల లెక్క'** కథ చెబుతాను. (అప్పుడే అక్కడికి మనవరాలు గీత వచ్చింది)

**రమణ** : అదేమిటి తాతా! కాకులకు లెక్కలు వచ్చా?

**తాత** : ముందు కథ వినండి. మీకే అర్థమవుతుంది.

ఒకప్పుడు అక్బర్ అనే చక్రవర్తి ఉండేవాడు. ఆయన దగ్గర బీర్బల్ అనే చాలా తెలివైన మంత్రి ఉండేవాడు. అతడు మంచి కవి కూడా. సమయానికి తగినట్లు చురుకుగా ఆలోచించేవాడు. ఎవరిని నొప్పించకుండా హాస్యంగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేవాడు.

అందుకే అక్బర్‌కు అతనంటే చాలా ఇష్టం. బీర్బల్, అక్బర్ తో చాలా చనువుగా మంచి మిత్రుడిలా ఉండే వాడు. (తాత కథ చెబుతుంటే ఇద్దరు ఊహించు కోవడం మొదలు పెట్టారు.)

## సన్నివేశం 2

**(ఒకరోజు ఉదయం అక్బర్, బీర్బల్ ఉద్యానవనంలో విహరిస్తున్నారు, అంతలో ఒక కాకి అక్బర్ తల మీదుగా ఎగిరింది...)**

అక్బర్ : ఇటుగా వెళ్ళిన పక్షి కాకిలా ఉంది.

బీర్బల్ : అవును ప్రభూ! కాకే! **(అంతలో ఇంకో కాకి అక్బర్ తల మీదుగా ఎగిరి వెళ్ళింది.)**

అక్బర్ : ఇంకో కాకి ... ఏమిటీ కాకుల గోల. (నవ్వుతూ....) చూడబోతే మన రాజ్యంలో ప్రజల కంటే కాకులే ఎక్కువున్నట్టుంది.

బీర్బల్ : అవును ప్రభూ! నాకూ అలాగే అనిపిస్తుంది.

## సన్నివేశం 3

**(మరునాడు అక్బర్ చక్రవర్తి సభలోని వారితో)**

అక్బర్ : మన రాజ్యంలో మొత్తం ఎన్ని కాకులు ఉన్నాయో నాకు తెలియాలి. మీకు వారం రోజులు గడువు ఇస్తున్నాను.కాకుల లెక్క మాత్రం ఖచ్చితంగా ఉండాలి. సరిగా చెప్పిన వారికి బహుమానం కూడా ఉంటుంది.

సభలోని వారు : రాజుగారికి ఈ విచిత్రమైన ఆలోచన ఎలా వచ్చిందో! రాజ్యం లోని కాకులన్నింటిని ఎలా లెక్కపెట్టగలం?

## సన్నివేశం 4

**(వారం రోజులు గడిచాయి సభలో....)**



అక్బర్ : ఖచ్చితమైన కాకుల లెక్క ఎవరు తెచ్చారు చెప్పండి. ఏమిటి? ఎవరూ లెక్కపెట్టలేకపోయారా?

(సభలోని వారందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటున్నారు. కానీ ఎవరు ఏమీ చెప్పలేదు).

బీర్బల్ : ప్రభూ! నేను లెక్క పెట్టాను. సరిగ్గా తొంభైరెండువేల నూట ఆరు కాకులు ఉన్నాయి మన రాజ్యంలో.

అక్బర్ : కానీ నీవు చెప్పిన సంఖ్య కన్నా ఎక్కువుంటే!

బీర్బల్ : అలాగైతే ప్రభూ! పొరుగు రాజ్యంలోని కాకులు మన రాజ్యంలోని వాళ్ళ చుట్టాల ఇంటికి వచ్చాయన్నమాట. చుట్టం చూపుకు!

అక్బర్ : లెక్క తక్కువొస్తే......

బీర్బల్ : మన కాకులు పొరుగు రాజ్యంలోని వాళ్ళ బంధువుల దగ్గరకు ఏ పెళ్లికో, పేరంటానికో వెళ్లి ఉంటాయి!

అక్బర్ : (పెద్దగా నవ్వాడు) శెభాష్! ఎటు తిప్పినా నీ బుద్ధి పదునే.. ఎవరక్కడ! బహుమతి తీసుకురండి.

బీర్బల్ గారు మీ సమయస్ఫూర్తికి, చాతుర్యానికి తగిన బహుమతి స్వీకరించండి.

## సన్నివేశం 5

**(ఇంట్లో దృశ్యం)**

**తాత** : అర్థగదీ కథ. కాకిలెక్కలు అంటే బీర్బల్ చెప్పినట్టుగా ఏదో నోటికి తోచిన సంఖ్య చెప్పడం. దానిని సమర్థించుకోవడం అన్నమాట. అప్పటి నుండి ఎవరైనా ఏమాత్రం ఒకదాని కొకటి సరిపోలని సమాధానాలు ఇస్తే **'కాకి లెక్కలు చెప్పకు'** అనడం అలవాటయి అదొక జాతీయంగా మారింది.

**రమణ** : తాతయ్యా! చాలా చాలా ధన్యవాదాలు. రేపు నేను బడిలో ఇదే కథ చెబుతాను.




- **మాట్లాడుకుందాం**

1) నీవు ఎప్పుడైనా కథలు విన్నావా?
2) నీకు ఎప్పుడైనా మీ అమ్మమ్మ కథలు చెప్పిందా?
3) నిన్ను తరగతిలో కథ చెప్పమని అడిగితే ఏ కథ చెప్తావు?
4) 'కాకి లెక్కలు చెప్పకు' అనే జాతీయాన్ని మీరు ఎప్పుడైనా విన్నారా?
5) కథలు వింటే మనసుకు కలిగేదేమి?
6) ఈ నాటికను గూర్చి ఎవరెవరు మాట్లాడుకున్నారు?



- **అర్థాలు తెలుసుకుంటా.**

నొప్పించకుండా = బాధించకుండా; ఉద్యానవనం=తోట; చుట్టాలు=బంధువులు; చాతుర్యం=తెలివి తేటలు

- **ఆలోచించండి -చెప్పండి- రాయండి.**

1) కథా సమయం కార్యక్రమం సమయంలో పిల్లలంతా ఏం చేస్తారు?
2) అక్బర్‌కు బీర్బల్ అంటే ఎందుకు ఇష్టం?
3) ఒకరోజు సభలో అక్బర్ చక్రవర్తి ఏమని ప్రకటించాడు?

4) కాకుల లెక్క ఎవరు తెచ్చారు?

5) బీర్బల్ సమయస్ఫూర్తిని ఎలా ప్రదర్శించాడు?

6) కాకి లెక్కలు అంటే ఏమిటి?

- **ఖాళీలను సరైన పదంతో పూరిస్తా.**

(కథలు, బీర్బల్, కాకుల లెక్క, బహుమానం, కథా సమయం)

1) నేను ......................... కథ చెబుతాను.

2) అక్బర్ దగ్గర ......................... అనే చాలా తెలివైన మంత్రి ఉండేవాడు.

3) సరిగా చెప్పిన వారికి ......................... కూడా ఉంటుంది.

4) మా బడిలో ......................... కార్యక్రమం ఉంది.

5) కథలు చెప్పడం వచ్చిన వాళ్లంతా ......................... చెబుతారు.

- **కింది పదాలకు సొంతవాక్యాలు రాయండి.**

గుసగుసలాడు, పరిష్కారం, సమయస్ఫూర్తి.

- **కింది పర్యాయ పదాలను గమనించండి. వాక్యాన్ని రాయండి.**

**1)** రాజ్యం = దేశవు, రాష్ట్రము, ఏలుబడి, పాలన, నాడు, సీమ, క్షేత్రము.

**2)** చాతుర్యము = తెలివితేటలు; నైపుణ్యం; చాకచక్యం; నేర్పరితనం

**3)** ఉద్యానవనము = తోట

.

- **కింది వాక్యాల్లోని క్రియలను గుర్తించి, అవి సకర్మక, అకర్మక క్రియల్లో వేటికి చెందినవో రాయండి.**

1) పిల్లలు కూర్చున్నారు.

2) తాతకథలు చెపుతున్నారు.

3) నేను లెక్క పెట్టాను.

4) బీర్బల్ సమస్యను పరిష్కరించాడు.

పాఠంలోని క్రియా పదాలను ఏరి పట్టికగా రాయండి.

- **స్వీయ స్పందన:**

గ్రంథాలయాన్ని సందర్శించి తెనాలి రామలింగని కథలు, మర్యాద రామన్న కథలు మొదలగు వివిధ పుస్తకాలు చదవండి.

## సృజనాత్మకత

**కథ చదువుతా, పేరు పెడతా :**

కొంగ, నక్క మంచి మిత్రులు. రోజు అడవిలో తిరుగుతూ ఆహారాన్ని తింటూ గడిపేవి. ఒకరోజు నక్క కొంగను తన ఇంటికి విందుకు పిలిచింది. కొంగ నక్క ఇంటికి వెళ్ళగా ఒక వెడల్పైన పళ్ళెంలో మంచి రుచికరమైన పాయసం చేసి పెట్టింది. కొంగకు వెడల్పైన పళ్ళెంలోని పాయసం తినాలంటే కష్టం అనిపించింది. నక్క ఆ పాయసాన్ని ఇలా తినాలని నాలుకతో నాకి చూపెట్టింది. మరికొన్ని రోజుల తర్వాత కొంగ నక్కను కూడా తన ఇంటికి విందుకు ఆహ్వానించింది. కమ్మని పులుసు చేసింది. నక్కకు కమ్మని వాసనకు నోరూరుతుంది. ఇంతలో కొంగ పులుసు నింపిన ఒక పొడవాటి కూజాను తెచ్చి పెట్టింది. నక్క ఉసూరుమంటూ దాన్ని చూచింది. కొంగ మరలా ఒక పెద్ద పళ్లెంలో పులుసు పోసుకొని త్వరగా చల్లారి పోతుందని ముందుగా తేలేదు అని నక్క ముందు పెట్టింది. ఇద్దరం ఒకేసారి భోంచేద్దాం అంది. నక్క సిగ్గు పడింది. నక్క తన తప్పు తెలుసుకుంది. కొంగ కూజాలోని పులుసుని, నక్క పళ్లెంలోని పులుసును సంతోషంగా ఆరగించాయి. కొంగ ఇచ్చిన విందుకు నక్క ధన్యవాదాలు చెప్పింది.

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) కథలోని పాత్రల లక్షణాలు చర్చించండి.
2) పాయసం ఎవరు చేశారు?
3) పొడవాటి కూజాలో పులుసు ఎవరు పెట్టారు?
4) నక్క ఎందుకు సిగ్గు పడింది?




**(పిల్లలూ! కథ నచ్చిందా.ఈ కథకు సరైన పేరు పెట్టండి. దీనిపై మీ అభిప్రాయాన్ని చెప్పండి.రాయండి.)**

**విద్యార్థులకు సూచన :** ● తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహాయంతో 'ఇ-లైబ్రరీ'ని ఉపయోగించండి. గ్రంథాలయంలోని వివిధరకాల బాలసాహిత్య పుస్తకాలను గమనించి చిత్రకథ మరియు పద్యచిత్ర కథల మధ్య తేడాలను చెప్పండి.
● కాకుల లెక్క నాటికను మీ పాఠశాలలో ప్రదర్శించండి.

**ఉపాధ్యాయ సూచన :** కాకుల లెక్క కథ సారాంశం సొంతమాటల్లో చెప్పించండి. రాయించండి.

# 17 జానపద గేయం

(ఉపాధ్యాయురాలు తరగతి గదిలోనికి అడుగుపెడుతుంది. విద్యార్థులందరూ లేచి నిలబడి నమస్కరిస్తారు.)

**ఉపాధ్యాయురాలు:** పిల్లలూ! ఈరోజు మనం జానపద గేయాలను గురించి తెలుసుకుందాం, పాడుకుందాం.

"జనపదం" అంటే "పల్లె". పల్లెలో నివసించేవారు జానపదులు. వారు నిత్య జీవితపు పనులు, పండుగలు,వివాహాదులలో పాడుకునేవి 'జానపదగేయాలు.' ఇవి ఒక తరం వారి ద్వారా మరొక తరానికి మౌఖికంగా అందించబడుతాయి. మీ అమ్మగారు మిమ్మల్ని నిద్రపుచ్చేటప్పుడు "జో అచ్యుతానంద జో జో ముకుందా! "అని పాడి ఉంటారు. అలాగే బతుకమ్మ పండుగ సందర్భంగా అందరూ కలిసి ''బతుకమ్మ! బతుకమ్మ ఉయ్యాలో'' అని పాడుకుంటూ ఆడుతారు. వీటిని జానపద గేయాలు అంటారు. అలాంటిదే ఈ కింది జానపద గేయం. దీనిని చక్కని ముఖ కవళికలు, అభినయంతో పాడుకుందామా!



ఇలాంటి గేయాలు మీరు కూడా వినే ఉంటారు కదా! మీ అమ్మగారు, అమ్మమ్మ, నాయనమ్మ గారు పాడిన పాటలు మీకు కూడా వచ్చే ఉంటాయి. ఒక్కొక్కరు వచ్చి మీకు వచ్చిన జానపద గేయాలను పాడండి.

**జ్యోత్స్న :** నేను మా అమ్మమ్మగారు పాడిన పాట ఇప్పుడు పాడి వినిపిస్తానండీ.

చుక్కలన్నీ చేరాయి
చందమామను చూశాయి
ఆకాశం వెలిగింది
అందంగా మారింది
చిన్నా చిన్నా తారలూ
చిరునవ్వులు నవ్వాయి
నవ్వుల కాంతులు
రాత్రి వేళలో ఆకసాన
రమ్యంగా నిలిచాయి.

**ఉపాధ్యాయురాలు:** రాత్రివేళలో ఆకాశంలోని నక్షత్రాలను, చంద్రుడిని, చక్కని వెలుగులను నీ పాటలో బాగా వివరించావు. చాలా బాగుంది జ్యోత్స్న. నీ పేరుకు తగ్గట్టుగా.

**ఆనంద్:** టీచర్ గారు! మా నాన్నమ్మ నేర్పిన పాట నేను కూడా పాడి వినిపిస్తాను.

**ఉపాధ్యాయురాలు:** అలాగే ఆనంద్! ఇలా నా దగ్గరకు వచ్చి అందరికీ వినిపించేలా స్పష్టంగా రాగయుక్తంగా పాడాలి మరి.

**ఆనంద్:** అలాగేనండి. ఇది ఒక 'బయోస్కోపు'. చిత్రాల పెట్టెలో వేరువేరు ప్రదేశాలను చూపిస్తూ పాడే పాటండి.

కాశీ పట్నం చూడరా బాబూ- చూడరా బాబూ!
కళకళలాడే గంగానదిని
కన్నుల పండుగగా చూడరా బాబూ!

అడుగడుగో విశ్వేశ్వరుడు
హర హర యను భక్తుల చూడు

హస్తినాపురి పట్నం చూడు
పాండవులేలిన పట్నం చూడు
తాజమహలును చూడరా బాబూ!
ముంతాజ్ జ్ఞాపక చిహ్నం చూడు

బెజవాడ కనకదుర్గమ్మ చూడు
భద్రాచల శ్రీరాముని చూడు
కృష్ణరాయుల రాజ్యం చూడు
కన్నుల పండుగగ చూడరా బాబు
చూచి జ్ఞానం పొందర బాబు



**ఉపాధ్యాయురాలు:** శభాష్! ఆనంద్ ఎంతో విజ్ఞానాన్ని అందించే జానపద గీతాన్ని చక్కగా పాడావు.

పిల్లలూ! ఇలా మన సంస్కృతులను, సాంప్రదాయాలను, ప్రకృతిని, ప్రసిద్ధ స్థలాలను గురించి తెలియజేసే ఎన్నో గేయాలు, కథలు జానపద సాహిత్యంలో ఉన్నాయి. మీరంతా కూడా మీ పెద్దవాళ్ల నుండి ఇటువంటి చక్కటి గేయాలను నేర్చుకుని రండి. లిఖిత రూపంలో లేని చక్కని గేయాలు మనము నేర్చుకుని, పాడుకొని కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడుకుందాం.




- **మాట్లాడుకుందాం.**

1) మీరు ఏ రాష్ట్రంలో నివసిస్తున్నారు?

2) మీ రాష్ట్రంలో మీరు చూసిన కొన్ని ప్రదేశాలను గురించి మీ మిత్రునితో చర్చించండి.

3) మీరు ఎప్పుడైనా పల్లెకు వెళ్లారా?

- **అర్థాలు తెలుసుకుంటా.**

జనపదం = పల్లె; పట్నం = నగరం; తారలు = నక్షత్రాలు; రమ్యము = అందమైనది; చిహ్నం=గుర్తు.

- **ఆలోచించండి -చెప్పండి- రాయండి.**

1) పండుగలను ఎందుకు జరుపుకుంటాము?

2) నక్షత్రాలు రాత్రిపూటనే ఎందుకు కనిపిస్తాయి?

3) భారతదేశంలో ప్రవహించే నదుల్లో జీవనదిగా పేరుపొందినది ఏది?

4) పాండవులు ఎంతమంది ?వారి పేర్లను తెలపండి.

5) తాజ్‌మహల్ ఎక్కడ ఉంది? ఎవరు కట్టించారు?

6) ''జ్యోత్స్న" అంటే అర్థం ఏమిటి? "నీ పేరు లాగానే చంద్రుడు, నక్షత్రాలపై గేయం బాగుంది" అని టీచర్ ఎందుకు అన్నారు.

7) బయోస్కోప్ గురించి మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

8) కృష్ణదేవరాయలు "తెలుగు భాషను" గురించి ఏమన్నారో అంతర్జాలం ద్వారా తెలుసుకోండి.

- **కింది పదాలకు నానార్థాలు నిఘంటువు సహాయంతో రాయండి.**

ఆకాశం = ..................................................

చిత్రము = ..................................................

పేరు = ..................................................

- **కింది వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి.**



1) జానపదగేయాలను గురించి తెలుసుకుందాం. 2) జ్యోత్స్న పాట పాడుచున్నది.

3) పిల్లలు గేయాలు నేర్చుకున్నారు.

- **పదాలు రాయండి :**

"జనపదం అంటే పల్లె'' ఈ పేరా చదివి అందులోని ఐదు ద్విత్వాక్షర పదాలను ఐదు సంయుక్తాక్షర పదాలను రాయండి.

జ్యోత్స్న పాడిన జానపద గేయంలోని ప్రాస పదాలను రాయండి.

- **ఆనంద్ పాడిన గేయంలో వచ్చిన ప్రదేశాల పేర్లను రాయండి.**

## సృజనాత్మకత

- కథను చదవండి. తెలంగాణ మాండలిక పదాలు తెలుసుకోండి. నోటుపుస్తకంలో కథకు తగిన బొమ్మలు గీయండి.

### నక్క ద్రాక్ష పండ్లు (మాండలికం) కథ

ఒక పేద్ద అడవిలో ఒక నక్క పొద్దుగాల సంధి ఏమైనా తినడానికి దొరుకుతాయా అని దేవులాడబట్టింది. కానీ ఆ దినం దానికి ఏమీ కానరాలే. దానికి తిరిగి తిరిగి యాష్టకొచ్చింది. అప్పుడు ఒక ద్రాక్ష తోట అగుపడ్డది. నక్కకు అది సూసి పానం లేసోచ్చినట్లైంది. ఉరుక్కుంట చెట్టుకాడికి పోయి ద్రాక్షపండ్ల గుత్తి పట్టుకోనీకి ఎగురుడు సురుజేసింది. ఎంత ఎగిరినా గాని అది అందుతలేదు. నక్కకు బగ్గ యాష్టకొచ్చింది. ఇగ ఇయ్యి అందుత లేవు ఇంకేడికన్నా పోవాలె అని అనుకుంది. గప్పుడే ఆడికి ఇంకో నక్క గూడా ఒచ్చింది. గిది నీకు గూడ అందుత లేవా? నా దగ్గర ఒక ఉపాయ ముంది. ఇద్దరం కలిసి మస్తుగా ఈటిని తినొచ్చు అని చెప్పింది. గదెట్ల ఇవి అందుతలేవు గదా! అని మొదటి నక్క అన్నది. అప్పుడు రెండవ నక్క నేను ఈడ కూకుంట నువ్వు నా మీదికెక్కి పండ్లు తిను. అటెన్క నువ్వు కూకో. నేను నీ మీద ఎక్కి పండ్లు తింట అని చెప్పింది. గిదేదో మంచిగుంది. అని రెండు నక్కలు గూడా మంచిగా గూడి పండ్లన్నీ తిని ఆకలి తీరుసుకున్నె.

ఈ కతలో నీతి ఏమిటంటే “కలిసి ఉంటే కలదు సుఖం, ఉపాయం ఉంటే ఊర్లేలొచ్చు.

ప్రశ్నలు

- కింది మాండలిక పదాలకు అర్థాలు నిఘంటువు సహాయంతో రాయండి.

  పొద్దుగాల = ..................., దేవులాడుట= ..................., యాష్టికి వచ్చు= ..................
- పై పరిచ్ఛేదాన్ని మీ సొంత భాషలో చెప్పండి.
- పై పేరాను చదివారు కదా దీనికి “శీర్షిక” ఏమని పెడతారు?
- గ్రంథాలయానికి వెళ్ళి మరికొన్ని నీతి పుస్తకాలను చదవండి.
- ఈ కథకు ముగింపును వేరు విధంగా మార్చి రాయండి.
- జానపద కథలలోని, మాండలిక కథలలోని అపరిచిత పదాలు నిఘంటువు ద్వారా అర్థాలు తెలుసుకొని జాబితా మీ నోటు పుస్తకంలో రాసుకోండి. చదవండి. నేర్చుకోండి.

**ఉపాధ్యాయ సూచన :** పాఠంలోని ఏదైనా పరిచ్ఛేదాన్ని పదానికి, పదానికి మధ్య అంతరాన్ని పాటిస్తూ బిగ్గరగా అర్థవంతంగా చదివించండి. సారాంశాన్ని వాడుకభాషలో చెప్పించండి.

# 18 ఆనంద నిలయం



"అక్కా!" పిలిచాడు చిన్నూ.

"ఏంట్రా!" తమ్ముడి వైపు తిరిగి అడిగింది అన్నూ.

"మొన్న శ్రీహరికోట నుండి రాకెట్ పంపారు కదా"

"అవును చంద్రయాన్"అంది అన్నూ.

"అది చంద్రుని దగ్గరికి చేరుకుందట"

చంద్రుని దగ్గరికి చేరుకోలేదు.

చంద్రుని కక్ష్యలోనికి చేరుకుంది.

**కక్ష్య** అంటే ...

కక్ష్య అంటే చెబుతాను కానీ ముందు ఇది చెప్పు. చంద్రుడు దేని చుట్టూ తిరుగుతాడు. భూమి చుట్టూ చెప్పాడు చిన్నూ. అవును. భూమి చుట్టూ చంద్రుడు ఒక మార్గంలో పయనిస్తాడు కదా, అని తమ్ముడు ప్రశ్నార్థకంగా ముఖం పెట్టేసరికి ఏంటి అలా ముఖం పెట్టావు ఇలారా!



నేను ఇక్కడ నిలుచున్నాను. నా చుట్టూ నేను తిరుగుతున్నాను. అంటే నేనెవరిని? భూమిని. "ఇప్పుడు నువ్వు అలా కొంచెం దూరం నుంచి నా చుట్టూ తిరుగు" తిరిగావు కదా. నువ్వు చంద్రుడివి నువ్వు నా చుట్టూ గుండ్రంగా ఒక వలయంలో తిరిగావు కదా! ఆ వలయమే **కక్ష్య**. ఇప్పుడు అర్థమైందా.

భలే! భలే! అన్నూ, చిన్నూ. నాకు చాలా సంతోషంగా ఉంది అంటూ చప్పట్లు కొడుతూ అభినందిస్తూ నాన్న ఆనందరావు ఇద్దరినీ దగ్గరికి తీసుకున్నాడు. చూశావా సుశీలా మన పిల్లలు ఎలా నేర్చుకుంటున్నారో. మీరే గదా నన్ను వంటింట్లో నుంచి పిలిచి చూడమంది. మీ శిక్షణ బాగానే పనిచేస్తుంది అంది సుశీల. మరి పిల్లల కోసం ప్రత్యేకంగా ఏం చేసి పెడదాం. భార్య వైపు తిరిగి అడిగాడు ఆనందరావు. వాళ్ళనే అడగండి. ఏం కావాలో. అదే చేసి పెడదాం? అన్నూ, చిన్నూ ఏం కావాలో చెప్పండి. ఆనందరావు పిల్లల్ని ఉత్సాహపరుస్తూ అడిగాడు. అమ్మ! నాన్నా! మీరు నాకు ఇష్టమని మినప సున్నివుండలు, తమ్ముడికి ఇష్టమని చేగోడీలు చేయటం చూశాం అంది అన్నూ. ఓరి ఓరి అవునా! సరే!

ఈ రోజు సాయంత్రం మనం ప్లానెటోరియం కు వెళ్తున్నాం. ఆనందరావు, సుశీల ప్రకటించారు. ప్లానెటోరియం ప్రక్కనే బాలాజీ టెంపుల్. అదే బిర్లా మందిర్ ఉంది కదా అమ్మా అంది అన్నూ. “అవును దానికి దగ్గరలోనే సైన్స్ మ్యూజియం కూడా ఉంది” అన్నాడు చిన్నూ.

ఓకే అన్నీ చూసొద్దాం అన్నారు అమ్మా, నాన్నలు.



## ఇవి చేద్దాం

- **మాట్లాడుకుందాం**

1) ఆకాశంలో మనం ఏమేమి చూస్తామో వాటి పేర్లు చెప్పండి ?

2) మీరు ఎప్పుడైనా రాకెట్ చూశారా? దానిని ఎక్కడ చూశారు ?

- **పదాలకు అర్థాలు తెలుసుకొందాము.**

చంద్రయాన్ = చంద్రుని యాత్ర; కక్ష్య = ఒక ఉపగ్రహం తిరిగే మార్గం; వలయం = గుండ్రని ఆకారం; రాకెట్ = అంతరిక్షనౌక; ప్లానెటోరియం = ఖగోళప్రదర్శనశాల.

- **ఆలోచించి - చెప్పండి - రాయండి.**

1) రాకెట్లను ఎవరు తయారు చేస్తారు ?ఎందుకు చేస్తారు?

2) పాఠంలో రాకెట్ ను ఎక్కడినుండి పంపారు?

3) పాఠం లో రాకెట్ ఎవరి దగ్గరకు చేరుకుంది?

4) అన్నూ, చిన్నూలకు తల్లిదండ్రులు ఏ తినుబండారాలు చేశారు? ఆనందరావు, సుశీల గారు తమ పిల్లల్ని ఏ విధంగా అభినందించారో మీ సొంతమాటల్లో రాయండి .

- **పాఠం చదువుతూ, ప్రశ్నలకు సరియైన జవాబు అక్షరాన్ని గడిలో రాస్తూ.**

**1)** శ్రీహరికోట నుండి చంద్రుని మీదకు ప్రయోగించినది. ( )

అ) విమానం ఆ) రాకెట్ ఇ) రైలు.

**2.** చంద్రుడు దీని చుట్టూ తిరుగుతాడు? ( )

అ) రాకెట్ ఆ) విమానం ఇ) భూమి.

**3.** భూమి చుట్టూ చంద్రుడు తిరిగే వలయాన్ని ఏమంటారు? ( )

అ) రక్ష్య ఆ) కక్ష్య ఇ) లక్ష్య

- **కింది వాక్యములో లోపించిన విరామ చిహ్నాలతో వాక్యాన్ని తిరిగి రాయండి.**

సరే ఈరోజు సాయంత్రం మనము ప్లానెటోరియం కు వెళ్తున్నాం ఆనందరావు సుశీల ప్రకటించారు.

- **వ్యతిరేక పదాలు రాయండి.**

1) ఇష్టం × .................................... 2) దూరం × ....................................

3) ఉత్సాహం × ................................ 4) సంతోషం × ....................................

- **పాఠంలో వచ్చిన నామవాచకాలను, సర్వనామాలను రాయండి.**

**ప్రాజెక్టు పని:**

అంతర్జాలం సహాయంతో పాత వార్తాపత్రికలు సేకరించండి "చంద్రయాన్'కు సంబంధించిన చిత్రాల కత్తిరింపులు పాఠశాల సూచన ఫలకం/గోడ బోర్డుపై ప్రదర్శించి తోటి విద్యార్థులతో చర్చించండి.

# 19 నీతి పద్యములు

పరులతోడ నీవు భాషించునప్పుడు
పెళుసుమాట లెపుడు పలుకబోకు
కాకి గోలకన్నా కర్ణ పేయముగాదె
చిలుక మాట పాట తెలుగు బిడ్డ.

చదువుచున్న వేళ జాగ్రత్తగా నీవు
స్పష్టముగను నోట పలుకవలయు
గొణుగుకొన్న యెడల కొండంత తప్పులు
తెలియ కొదుగుచుండు తెలుగు బిడ్డ.

పట్టుబట్టి చదివి బట్టి పెట్టుటగాదు
సారమెరిగి నీవు చదువవలయు
అర్ధమయ్యే నేని ఆపైన కంఠత
సులభమౌను నీకు తెలుగు బిడ్డ.

నిలిపి కుదురైన దస్తూరి నేర్చుకొమ్ము
వ్రాయవలెను ముత్యాల సరాల రీతి
చదువువారలు విసిగి వేసారునటుల
గొలుసు వ్రాతలు వ్రాయకు తెలుగు బిడ్డ.

1) **అర్థాలు :** పరులు=ఇతరులు; భాషించునప్పుడు= మాట్లాడునప్పుడు; పెళుసు మాటలు= ఇతరులను బాధపెట్టు మాటలు, కఠినమైన మాటలు; పలుకబోకు=మాట్లాడవద్దు; కర్ణపేయము= చెవులకు ఇంపుగా ఉండు.

**భావం:** ఓ తెలుగు బిడ్డా !ఇతరులతో మాట్లాడునప్పుడు వారిని బాధపెట్టునట్లుగా ఎప్పుడును మాట్లాడబోకుము. కాకి గోల కన్నా చిలుక మాట, పాట చెవులకు ఇంపుగా ఉండును కదా!

2) **అర్థాలు:** కొండంత తప్పులు=పెద్ద పెద్ద తప్పులు; ఒదుగు చుండు=వచ్చుచుండు.

**భావము:** ఓ తెలుగు బిడ్డా !చదువునప్పుడు స్పష్టముగా నోటబట్టి చదవవలెను. మాట స్పష్టముగా బయటకు రాకుండా నోట్లో గొణుగుకొనిన యెడల మనకు తెలియకుండానే పెద్దపెద్ద తప్పులు వచ్చుచుండును.

3) **అర్థాలు:** పట్టుబట్టి= బలవంతముగా; బట్టి పెట్టుట= కంఠస్థము చేయుట; సారము= అర్థము; ఎరిగి= తెలుసుకొని; కంఠత=కంఠస్థం చేయుట.

**భావము:** ఓ తెలుగు బిడ్డా! బలవంతముగా కంఠస్థము చేయుటకాక అర్థమును తెలుసుకొని చదవవలయును. అర్థము తెలిసిన తరువాత కంఠస్థము చేయుట సులభమగును.

4) **అర్థాలు :** దస్తూరి= చేతివ్రాత; వేసారుట= విసిగిపోవుట; ముత్యాలసరము= ముత్యాల దండ.

**భావము :** ఓ తెలుగు బిడ్డా! చదువువారు విసుగు చెందునట్లుగా గొలుసురాతను రాయకుము. ముత్యాల దండ వలె కుదురైన చేతిరాతను నేర్చుకొనుము.




- **మాట్లాడుకుందాం**

1) ఇతరులతో మాట్లాడేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనుకుంటున్నారు.

2) చిలుక పలుకులు ఎలా ఉంటాయని మీరు భావిస్తున్నారు.

3) చదువుకునేటప్పుడు తప్పులు రాకుండా ఉండాలంటే నీవేం చేస్తావు?

4) నీవేమైన శతక పద్యాలు నేర్చుకుంటే వాటిలో మీరు గ్రహించిన విషయాన్ని చర్చించండి.

- **పదాలకు అర్థాలు తెలుసుకొందాము .**

కర్ణపేయము = చెవికి ఇంపుగా ఉండుట; బట్టి పెట్టు = కంఠస్థము చేయు; సారమెరిగి=అర్థము తెలుసుకొని; దస్తూర్తి = చేతి వ్రాత.



- **ఆలోచించండి - చెప్పండి - రాయండి .**

1) చిలుక మాట కర్ణపేయము అంటే మీకు ఏం అర్థమైంది?

2) చదువుతున్నప్పుడు తప్పులు ఎందుకు వస్తాయి?

3) ఒక విషయాన్ని అర్థం చేసుకుంటే చదివితే కలిగే ప్రయోజనం ఏమిటి?

4) చదివే వారికి విసుగు కలగకుండా ఉండాలంటే ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలి?

- **కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1) స్పష్టముగను ........................ పలుకవలయు.

2) పెళుసు మాటలెప్పుడు ............................

3) పట్టుబట్టి చదివి ............................ పెట్టుట కాదు.

4) వ్రాయవలెను ...................... రీతి.

- **కింది పదాలను నేర్చుకుని, తప్పులు లేకుండా రాయండి.**

కర్ణపేయము, పెళుసు మాట, గొణుగుకొనుట, కంఠత, దస్తూరి, ముత్యాలసరాలు, విసిగివేసారుట, గొలుసువ్రాత.

పద్యములో మీకు నచ్చిన అంశాలకు గీత గీయండి. వాటి గురించి చర్చించండి.

- **కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు ఇవ్వబడినవి. సరియైన పదం ఉపయోగించి వాక్యాన్ని మరలా రాయండి.**



**1)** పరులతో నీవు సంభాషించునప్పుడు

ఇతరులు | తనవారు | మిత్రులు

**2)** గొణుకు కొన్న యెడల కొండంత తప్పులు

చిన్న చిన్న | పెద్ద పెద్ద | తెలియనట్టి

**3)** పట్టుబట్టి చదివి బట్టి పెట్టుటగారు.

కంఠస్తము చేయుట | అర్థము చేసికొనుట | పదేపదే చదువుట

**4)** నిలిపి కదురైన దస్తూరి నేర్చుకొమ్ము.

గొలుసురాత | చేతిరాత | అసహ్యమైనరాత

- **కింది పద్యపంక్తులను చదివి, ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలను ఏరి రాయండి.**

1) చదువుచున్న వేళ జాగ్రత్తగా నీవు

2) స్పష్టముగను నోట పలుకవలయు

3) గొణుగు కొన్న యెడల కొండంత తప్పులు

4) తెలియ కొదుగుచుండు తెలుగుబిడ్డ.

**ఉదా:** బిడ్డ – ద్విత్వాక్షరములు

చదువుచున్న – సంయుక్తాక్షరము.

- **పద్యాన్ని చదివి తప్పులు లేకుండా అనులేఖనం శుద్ధ లేఖనం చేయండి.**

"నిలిపి కుదురైన దస్తూరి ..................... గొలుసు వ్రాతలు వ్రాయకు తెలుగు బిడ్డ"

- **కింది పద్యపాదాలను సరియైన క్రమములో అమర్చి రాయండి.**

1) సారమెరిగి నీవు చదువువలయు

2) సులభమౌను నీకు తెలుగు బిడ్డ

3) పట్టుబట్టి చదివి బట్టి పెట్టుటగాదు

4) అర్థమయ్యేనేని ఆపైన కంఠత.

- **పద్యాలు చదివి కింది పదాలకు ప్రాస పదాలు రాయండి.**

(1) పెట్టు (2) అండ (3) మాట (4) కస్తూరి (5) పోలుసు (6) నీతి

- **కింది పర్యాయపదాలను గమనించండి. వాక్యాన్ని రాయండి.**

పరులు, జాగ్రత్త, కర్ణము, బట్టి, దస్తూరి.

ఉదా: పరులు = ఇతరులు, పరాయి, మనవారుకాని వారు.

- **కింది పదాలకు నానార్థాలు రాయండి.**

1) **మాట :** పలుకు, వచనము, వాక్కు, పదము, సంభాషణ

2) **చదువు :** విద్య, పఠనం, అధ్యయనం అభ్యాసనం, నేర్చుకొనుట.

3) **బిడ్డ :** పిల్ల, శిశువు, సంతానం, చిన్నారి, పసిబిడ్డ, బాలుడు/బాలిక, కూతురు/కొడుకు.



## సృజనాత్మకత

ఈ పద్యముల నుండి ఏమి నేర్చుకున్నారో మీ సొంతమాటల్లో రాయండి.

పద్యాలలో మీకు నచ్చిన పంక్తులను అందమైన చేతివ్రాతతో రంగు అట్టలపై రాయండి. రంగులలో అలంకరించండి. తరగతిలో ప్రదర్శించండి.

# 20 ఆడినమాట తప్పరాదు



అనగనగా ఒక అడవి. సింహము ఉదయం వేటకు బయల్దేరింది. మధ్యాహ్నం గుహకు తిరిగి వచ్చేదారిలో అంతకు ముందే గుహ దగ్గరలో ఉంచిన బోనులో చిక్కుకుంది. ఎంత ప్రయత్నించినా బయటకు రాలేకపోయింది. పక్క గ్రామం నుండి తన ఇంటికి వెళ్తున్న రాజన్నను చూసింది. సింహానికి ప్రాణం లేచి వచ్చినట్లయింది.

ఓ మిత్రమా! ఇటు రమ్ము. అని రాజన్నను పిలిచింది. సింహాన్ని చూసి భయపడ్డాడు రాజన్న.



మిత్రమా! భయపడకు. నాకు వయసైపోయింది.పొరపాటున ఈ బోనులో చిక్కుకున్నాను. నన్ను విడిపించి పుణ్యం కట్టుకో అని ప్రాధేయపడింది. ఆ.. ''నీవుబయటకు వచ్చి నన్ను చంపి తినేస్తావు'' అన్నాడు రాజన్న. ''లేదు లేదు మిత్రమా! నీకు నా గుహలో ఉన్న బంగారం కూడా ఇస్తాను'' అన్నది సింహం. బంగారం ఇస్తానంటుంది. నన్ను ఏమి

చేయనంటుంది అని ఆశపడి బోను తెరిచాడు రాజన్న. అంతే సింహం బయటకు వచ్చి నిన్ను తినేస్తానని దగ్గరకు రాబోయింది.

నీ బంగారం నాకు వద్దే వద్దు. నీవు నన్నేమీ చేయనంటే నమ్మాను.బుద్ధిగడ్డితిని బోను తెరిచాను. నన్నేమీ చేయకు అని రాజన్న సింహాన్ని బ్రతిమలాడుకున్నాడు. అక్కడి చెట్టు పైకి వచ్చిన కోతిని చూశాడు రాజన్న. కోతితో చూడన్నా! నన్నేమీ చేయనంటే నేను బోను తెరిచాను. ఇప్పుడు నన్నే తింటానంటుంది. నాకు నీ బంగారం వద్దు. నన్ను విడిచి పెట్టమని కోరాను. నీవే న్యాయం చెప్పు అని అన్నాడు రాజన్న.



సింహం తన బోనులో చిక్కుకున్న విషయం అంతా కోతికి చెప్పింది. కోతి ఉపాయం ఆలోచించింది. "ఇతడు వచ్చే సమయానికి నీవు బోనులో ఎక్కడ నిలబడ్డావో చూపించు" అంది. బోనులోకి వెళ్తూ "ఇదిగో ఇక్కడ" అంది సింహం. అక్కడేనా ఇంకా లోపల ఉన్నావా? అంది కోతి. ఇంకొంచెం లోపలికి జరిగింది సింహం. అంతే ఇదే మంచి అవకాశమని తలచి చెట్టు పైనుండి కోతి బోను మూతను మూసివేసింది. సింహం మళ్ళీ బోనులో బందీ అయిపోయింది.

"ఇదేంటి మళ్ళీ నన్ను బోనులో బందీ చేశావు." అంది సింహం. "నీవు ఆడినమాట తప్పావు. సహాయం చేసిన వాడికే హాని తలపెట్టావ్." అంది కోతి. "నీవు బంగారం ప్రలోభానికి ఆశపడి నీ ప్రాణానికే ముప్పు తెచ్చుకున్నావ్" అని రాజన్నను గద్దించింది కోతి. రాజన్న కోతికి ధన్యవాదాలు చెప్పి పరుగులంకించుకొని వెళ్లిపోయాడు. సింహం పశ్చాత్తాపంతో తప్పు చేశానని బాధపడింది. తన తప్పు తెలుసుకున్న సింహాన్ని కోతి విడుదల చేసిందా? నీవైతే ఏం చేస్తావు? ...............

● **మాట్లాడుకుందాం**



1) మీరు ఎప్పుడైనా అడవిని చూశారా?

2) అడవిలో ఏమేమి ఉంటాయి?

3) వన్య మృగాలను ఎక్కడ చూశారు?

4) నీవు ఎప్పుడైనా ఆడినమాట నిలబెట్టుకున్నావా?

5) ఆడినమాటను తప్పుట వలన కలుగు నష్టమేమి.

● **ఆలోచించండి- చెప్పండి- రాయండి.**

1) సింహం ఎలా బోనులో చిక్కుకుంది?

2) ఓ మిత్రమా! అని ఎవరు ఎవరిని పిలిచారు?

3) రాజన్న బోను ఎందుకు తెరిచాడు?

4) రాజన్న తనకు న్యాయం చెప్పమని ఎవరితో అన్నాడు?

5) సింహం ఎందుకు బాధపడింది?

● **ఖాళీలను సరైన పదంతో పూరించండి.**

1) సింహం గుహ దగ్గరలోనున్న .............................. చిక్కుంది. (గదిలో/బోనులో)

2) నా గుహలో ఉన్న .............................................. ఇస్తాను. (బంగారం, వెండి)

3) చెట్టు పై నుంచి వచ్చిన ముసలి ............................ రాజన్న చూశాడు. (నక్కని/కోతిని)

4) కోతి ............................................................. ఆలోచించింది. (ఉపాయం/ అపాయం)

● **ఎవరు ఎవరితో చెప్పారు. రాయండి.**

1) "నాకు వయసై పోయింది." ..............................................

2) "బుద్ధి గడ్డితిని బోను తెరిచాను." ..............................................

3) "అక్కడేనా ఇంకా లోపల ఉన్నావా?" ..............................................

4) "ఇప్పుడునన్నే తింటాననటుంది." ..............................................

- కింది జాతీయాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాస్తా.

1) ప్రాణం లేచి వచ్చినట్లు = ..........................................................

2) బుద్ధి గడ్డి తినుట = ..........................................................

3) పరుగు లంకించుకొనుట, ఆడిన మాట తప్పుట. = ..........................................................

- సరియైన క్రమంలో రాయండి.

1) ఇంకొంచెంలోపలికి జరిగింది సింహం.

2) మీ ప్రాణానికే ముప్పు తెచ్చుకున్నావు.

3) సింహంకు ప్రాణం లేసి వచ్చినట్లైంది.

4) నన్నువిడిచి పెట్టమని కోరాను.

- కింది వాక్యములలో కర్త, కర్మ, క్రియలను గుర్తించండి.

1) సింహం వేటకు బయల్దేరింది.

2) సింహాన్ని చూసి రాజన్న భయపడ్డాడు.

3) కోతి బోను మూతను మూసివేసింది.

- కింది వాక్యాలలో క్రియను గుర్తించండి.

1) సింహం పశ్చాత్తాపంతో బాధపడింది.

2) రాజన్న సింహాన్ని బ్రతిమలాడుకున్నాడు.

3) రాజన్న కోతికి ధన్యవాదాలు చెప్పాడు.

## కథా సమయం

- ఆడినమాట తప్పని
ఆవు-పులి కథను
మీ కుటుంబసభ్యులనడిగి
తెలుసుకోండి.
మీ సొంతభాషలో రాయండి.



- గ్రంథాలయమునకు వెళ్లి మరికొన్ని జంతువుల కథల పుస్తకాలను తెచ్చుకొని చదవండి. మీకు నచ్చిన కథనం మీ స్నేహితులకు చెప్పండి. కథను మీ సొంతభాషలో రాయండి.

- పాఠంలోని ఒకటి, రెండు పరిచ్ఛేదాలు చదివి వాటి సంబంధాన్ని చర్చించండి.

**ఉపాధ్యాయ సూచన :** విద్యార్థులకు వివిధ పఠన సాహిత్యాలను అనగా కథలు, బాలగేయాలు, సంభాషణలు, నాటకాలు మొదలగు సాహిత్య భేదాలను వివరించవలెను.

హలో పిల్లలూ!

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.

2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.

3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.




POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....

CHILD LINE 1098 NIGHT & DAY

CHILDLINE (చైల్డ్‌లైన్) 1098–అనునది జాతీయ 24 గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

కొత్త వెలుగువైపు
Towards a new dawn

**ఉపాధ్యాయ సూచన :** POCSO e-box గురించి, CHILD LINE 1098 గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు 1098 నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె
बालभारती इयत्ता चौथी (तेलुगु)
₹ 69.00